తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం

సంపుటి-95
సంచిక-3
అక్టోబర్-2022



## దీపావళి పర్వదినోత్సవ శుభాకాంక్షలు


ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా,

## ధర్మకర్తల మండలి



| బోగా సహదేవ్ | ద్యావరిశెట్టి గంగాధర్ | గాలి మురళీధర్ | కస్తూరి హరిప్రసాద్ | గట్టు నర్సయ్య | పోతు రాజారాం |
|---|---|---|---|---|---|
| చైర్మెన్, బి.ఓ.టి | కార్యదర్శి, బి.ఓ.టి | ధర్మకర్త | ధర్మకర్త | ధర్మకర్త | ధర్మకర్త |

## కార్యనిర్వాహక వర్గం-2022-24



| సంకు సుధాకర్ | వేముల మనోహర్ | బింగి సత్యనారాయణ | యెలిగేటి రాజ్‌కుమార్ | డా॥రాధా మోహన్ | సంగెవేని రవీంద్ర |
|---|---|---|---|---|---|
| అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి | కోశాధికారి | ఉపాధ్యక్షులు, పరిపాలన | ఉపాధ్యక్షులు, సాంస్కృతిక | ఉపాధ్యక్షులు, సాహిత్య, క్రీడా |



| జక్కని శ్రీనివాస్ | తాళ్ళ లక్ష్మణ్ | గుజ్జేటి కృపేందర్ | డా॥ద్యావరిశెట్టి అనుపమ | వాసాల గంగాధర్ | అల్లె శ్రీనివాస్ |
|---|---|---|---|---|---|
| సంయుక్త కార్యదర్శి,పరిపాలన | సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక | సంయుక్త కార్యదర్శి, సాహిత్య,క్రీడ | కార్యవర్గ సభ్యులు | కార్యవర్గ సభ్యులు | కార్యవర్గ సభ్యులు |



| కొక్కుల రమేశ్ | జిందం భాస్కర్ | అల్లె శంకరయ్య | చిల్వేరి గంగాదాస్ | సదుల రమేశ్ | వీరబత్తిని సత్యనారాయణ |
|---|---|---|---|---|---|
| కార్యవర్గ సభ్యులు | కార్యవర్గ సభ్యులు | కార్యవర్గ సభ్యులు | కార్యవర్గ సభ్యులు | కార్యవర్గ సభ్యులు | కార్యవర్గ సభ్యులు |

## మహిళాశాఖ - 2022-24



| బెహరా లలిత | టి.అపరాజిత | ఎమ్.మేఘమాల | పిల్లమారపు పద్మ | ఇ.విజయలక్ష్మి | గుండు శోభారాణి | చిల్వేరి విజయలక్ష్మి | నక్క సునంద | గుండేటి వెంకటలక్ష్మి | మిట్టపెల్లి మమత | దుడుక అనురాధ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అధ్యక్షురాలు | కార్యదర్శి | సభ్యురాలు | సభ్యురాలు | సభ్యురాలు | సభ్యురాలు | సభ్యురాలు | సభ్యురాలు | సభ్యురాలు | సభ్యురాలు | కో-ఆప్ట్ సభ్యురాలు |

## ప్రాపర్టీ సబ్ కమిటీ



| మాదిరెడ్డి కొండారెడ్డి | గాలి మురళీధర్ | డా॥జి.హరికిషన్ | సబ్బని రామ్‌దాస్ | ఎ.ఎస్.ఆర్.కృష్ణప్రసాద్ | నీలి నాగేశ్వర్ | అల్లె చక్రపాణి |
|---|---|---|---|---|---|---|
| కన్వీనర్ | కార్యదర్శి | సభ్యులు | సభ్యులు | సభ్యులు | సభ్యులు | సభ్యులు |


BeingKare
We Kare For You
FREE FACILITIES & BENEFITS
DOCTOR COSULTATION
PATHOLOGY
PICK UP
CARE BUDDY ASSISTANCE
SINGLE ROOM | TWIN SHARING
HASSLE FREE DOCUMENTATION
HYGIENE FOOD TO PATIENT & ATTENDANT
MEDICINES
DROP
FOLLOW UP OPD
FREE
Doctor Consultation
FOR APPOINTMENT CALL
75066 66266
75066 66466
SURGERIES | TREATMENTS
PROCTOLOGY
PILES
FISSURE
FISTULA
PILONIDAL SINUS
ENT
SINUS SURGERY
SEPTOPLASTY
EAR SURGERY
TONSILLECTOMY
ADENOID TREATMENT
VASCULAR
VARICOSE VEINS
VARICOCELE
SPIDER VEINS
UTERINE FIBROIDS
DIABETIC FOOT ULCER
DEEP VEIN THROMBOSIS
AESTHETICS
GYNAECOLOGY
HAIR TRANSPLANT
LIPOSUCTION
BREAST SURGERY
HAIRFALL PRP
FACE LIFT
LIPOMA
ORTHOPEDICS
CARPALS TUNNEL SYNDROME
ACL TEAR
KNEE REPLACEMENT
HIP REPLACEMENT
SPINALCORD
LAPAROSCOPY
HERNIA
GALLSTONE
RECTAL PROLAPSE
APPENDICITIS
HYSTERECTOMY
UROLOGY
KIDNEY STONE
HYDROCELE
PHIMOSIS
CYSTOSCOPY
CIRCUMCISION
GYNAECOLOGY
HYSTEROSCOPY
FEMALE GENITAL PROCEDURE
VAGINAL CYST
IRREGULAR PERIODS
HYMENOPLASTY
VAGINAL DISCHARGE
PAP SMEAR
PREGNANCY CARE
VAGINAL TIGHTENING
HYSTERECTOMY
TERMINATION OF PREGNANCY
OVARIAN CYST
PCOS PCOD
OPTHALMOLOGY
CATARACT
LASIK
ENDOCRINOLOGY
THYROID
PANCREAS
DIABETES
ADRENAL GLAND
TESTES
FERTILITY
IVF TREATMENT
IUI TREATMENT
MALE INFERTILITY
FEMAL INFERTILITY
CARDIOLOGY
ANGIOGRAPHY
ANGIOPLASTY
MUMBAI | NAVI MUMBAI | THANE | BHIWANDI
www.BEINGKARE.com




Advt.

Published by: The Bombay Andhra Mahasabha & Gymkhana, 10-C, Lakhamsee Napoo Road, Dadar (E), Mumbai-400 014, Tel: 24144377/24144388, Email: mahasabha@gmail.com

# దర్పణం

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక





అక్టోబర్ - 2022

అధ్యక్షులు / సారథ్యం

**సంకు సుధాకర్**

ప్రధాన కార్యదర్శి

**వేముల మనోహర్**

సంపాదకులు

**సంగెవేని రవీంద్ర**

**కార్యవర్గం**

బింగి సత్యనారాయణ
కోశాధికారి

యెలిగేటి రాజ్‌కుమార్
ఉపాధ్యక్షులు, పరిపాలనా శాఖ

డా॥రాధా మోహన్
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ

జక్కని శ్రీనివాస్
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా శాఖ

తాళ్ళ లక్ష్మణ్
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ

డా॥గుజ్జేటి కృపేందర్
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా శాఖ



ఈ సంచికలో..

- కథలు, కవితలు
- వార్తలు, విశేషాలు
- మహాసభ కార్యక్రమ వివరాలు
- ఇంకా మీకు నచ్చే, మీరు మెచ్చే అంశాలెన్నో..


## అధ్యక్షుల సందేశం

అందరికీ నమస్కారం..!

జీవితం అంటే ఎంతో సంక్లిష్టమైనది.. ఎన్నో రకాల భావావేశాలకు అది నిలయం. అందులో ధైర్యం ఒకటి. అర్జునుడు ధైర్యవంతుడే కానీ, యుద్ధ సమయంలో విషాదం అనే భావావేశానికి గురయ్యాడు. ఆ తర్వాత కథ తెలిసిందే..!

ఆటలో గానీ, పోటీలో గానీ, యుద్ధంలోగానీ ప్రవేశించబోయే ముందు ధైర్యంగా ఉండాలి. క్రికెట్ ఆటనే గమనించినట్లయితే, ఆటకు ముందు ఇరువైపు కెప్టెన్‌లు విశ్వాసాన్ని ప్రకటిస్తారు.. అదే వారి ధైర్యం. అట్లాగే ఎన్నికల పోటీల్లో కూడా అభ్యర్థులు అలాంటి ధైర్యాన్నే కలిగి ఉంటారు. తమ శక్తిని అంచనా వేసుకుంటారు. మానసిక ధైర్యాన్ని పెంచుకుంటారు. గెలవాలనుకున్నప్పుడు భావావేశ సంయమనం పెంచుకోవాలి. యుద్ధంలో, పోటీల్లో పాప భయం, బంధు ప్రీతి, నిర్వీర్యత లాంటి భావావేశాలు ముసురుకున్నప్పుడు తనను తాను కంట్రోల్ చేసుకున్నవాడే విజయానికి చేరువౌతాడు. భావావేశ సంయమనం పాటించినప్పుడు ఒకరకమైన ఉద్వేగం కలుగుతుంది.. ఉత్తేజం కలుగుతుంది.. అదే గెలుపుకు బాట వేస్తుంది..

పరస్పర విరుద్ధమైన ఎమోషన్స్ ఒక్కసారిగా చుట్టుముట్టినప్పుడు మనిషికేం చేయాలో తోచదు. ఉక్కిరి బిక్కిరి అవుతాడు. బిత్తర చూపులు చూస్తాడు.. దీనినే 'ప్రాబ్లెం అప్రోచ్ సిండ్రోమ్' అంటారు.

ఇదే అంశాన్ని ప్రస్తుత పరిస్థితులకు వర్తింపచేసుకుంటే.. అంతులేని ఆకాంక్షలు.. అనుసరణలు.. మనిషిని సతమతం చేస్తున్న తరుణమిది. గెలిచిన వాడిని చూస్తే ఓర్వలేని తనం.. ఏదైనా సాధించినవాడిని చూస్తే ఈర్ష్యాద్వేషాలు.. ఇతరుల కీర్తి ప్రతిష్టలు చూస్తే అసహనం..! ఇవేవీ కూడా మనిషిని ముందుకు నడపలేవ్.. అంతరంగంలో ఎన్ని రకాల భావావేశాలున్నా.. సంయమనంతో నియంత్రించుకున్నవాడే తన గెలుపు దారులు నిర్మించుకుంటాడు. ఎమోషన్స్ ఎప్పుడైతే బుద్ధిని ఆక్రమించుకుంటాయో మనిషి విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతాడు. పరనింద, ఆత్మ స్తుతికి దిగజారుతాడు.. దీంతో సమాజంలోనైనా, సంస్థల్లో నైనా అలజడి మొదలవుతుంది. చివరికి అంతర్గత కలహాలకు.. ఆ పై గౌరవ ప్రతిష్టలకు భంగం కలుగ చేస్తుంది

భావావేశ సంయమనమే భద్రమైన భావి జీవితానికి ఆలంబన అవుతుంది.

మీకైనా..నాకైనా.. ఎవ్వరికైనా..!!

- సంకు సుధాకర్
అధ్యక్షులు


ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

**The Bombay Andhra Mahasabha & Gymkhana**

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832

E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org



# ఆంధ్ర మహాసభ
# వినాయక నిమజ్జనోత్సవం



పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు యెలిగేటి రాజ్‌కుమార్, సం॥కార్యదర్శి జక్కని శ్రీనివాస్

- ఘనంగా ఏర్పాట్లు
- శాస్త్రోక్తంగా పూజలు
- భక్తులకు ప్రసాద వితరణ
- కార్యవర్గ సభ్యులు, మహిళల నృత్యాలు
- శివాజీ పార్క్ బీచ్ సముద్రంలో నిమజ్జనం
- రాత్రి ఒంటి గంట వరకు వీడ్కోలు వేడుకలు

## 4 సెప్టెంబర్ 2022, ఆదివారం



వాహనం ముందు మహిళా శాఖ సభ్యులు



పూజలు నిర్వహిస్తున్న కార్యవర్గ, మహిళాశాఖ సభ్యులు



గణనాయకునికి వీడ్కోలు పూజలు

ఆంధ్ర మహాసభలో వినాయక చవితి నాడు ప్రతిష్టించిన వినాయకుడు నిత్యపూజలందుకున్నాడు. మహాసభలో కళలు, భాషా, సాహిత్యంతో పాటు సదాచారాలు, సాంప్రదాయాలు కూడా నియమం తప్పకుండా అనాది నుంచి అమలు చేస్తున్నారు. వినాయక నిమజ్జనం కూడా ఘనంగానే నిర్వహించారు.

నిమజ్జనానికి ముందుగా వేద పండితులు మోహన్‌గారు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు యెలిగేటి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిమజ్జనోత్సవ ఏర్పాట్లు భక్తుల్ని ఆకట్టుకున్నాయి. ఆది దేవునికి ప్రసాదం సమర్పించిన తర్వాత అతిథులందరికీ ప్రసాదాన్ని అందించారు.

తర్వాత కార్యవర్గ సభ్యులు, మహిళా శాఖ సభ్యులు గణనాయకునికి వీడ్కోలు ప్రార్థనలు చేశారు. ఒక టెంపోలో



హుషారుగా నాట్యం చేస్తున్న ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్



శాస్త్రోక్తంగా పూజలు

గణనాయకున్ని చేర్చి భక్తి ప్రవృత్తులతో, టపాకాయలు పేల్చి 'గణపతి బొప్పా మోరియా, పుడ్చా వర్షి లౌకర్ యా' అని నినాదాలిస్తూ, ఆడుతూ పాడుతూ వీడ్కోలు పలికారు. మహిళా సభ్యులతో పాటు, కార్యవర్గ సభ్యులు, హాజరైన భక్తులు ఆడ మగా తేడా లేకుండా నృత్యాలు చేసి వినాయకున్ని సాగనంపారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్త పోతు రాజారాం, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు యెలిగేటి రాజ్‌కుమార్, సాహిత్య,క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, సంయుక్త కార్యదర్శి జక్కని శ్రీనివాస్, కోశాధికారి బింగి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు అల్లె శ్రీనివాస్, వీరబత్తిని సత్యనారాయణ, వాసాల గంగాధర్, జిందం భాస్కర్, కొక్కుల రమేశ్, సదుల రమేశ్, అల్లె శంకరయ్య, మహిళా శాఖ అధ్యక్షురాలు బెహరా లలిత, కార్యదర్శి తాడెపల్లి అపరాజిత, కార్యవర్గ సభ్యులు ఎమ్.మేఘమాల, పిల్లమారపు పద్మ, ఇ.విజయలక్ష్మి, గుండేటి వెంకటలక్ష్మి, మిట్టపెల్లి మమత తదితరులు పాల్గొన్నారు.

❀❀❀

**దర్పణం- చదవండి..! చదివించండి..!**

కవితా దర్పణం

## ఒక ప్రయాణం




విజయదుర్గ
91360 09991


అనురాగం, ఆనందం అందించే
నిన్ను వొదిలి..
నా కోసం ఎదిరిచూసే వారెవరూ లేని
ఎడారికి నేనెందుకు వెళుతున్నానో నాకే తెలియదు..
వెళ్ళే చోట నా అస్తిత్వానికి గుర్తింపే లేదు
కరుణ, జాలి, ప్రేమల చిరునామా లేదు..
నిస్సారంగా, నిస్త్రాణంగా నా ప్రయాణం..
ఎందుకీ గందరగోళ ప్రయాణమంటూ
అంతరంగంలో అంతులేని ప్రశ్నల పరంపరలు
గతాన్ని తలుచుకుంటున్న వేళ
ఈ శుష్క ప్రయాణం వెక్కిరిస్తుంటోంది..

అలిసిపోయిన ఆలోచనాత్మల కళేబరాలను
మోస్తూ సాగుతున్న ఈ ప్రయాణానికి
ఆది లేదు అంతం కనిపించడం లేదు..

వెన్నెల రాత్రుల్లో సైతం చీకటి పొరలు కమ్ముకున్న నన్ను..
చితికిన మనస్సుపై మమతల పరిమళాన్ని చల్లిన నువ్వు..
ఊపిరివై నిలిచావు.. నేను బానిసగా మారాను..

భూమిని కొలిచేందుకు రేఖల
ప్రహసనం ఉంటుందేమో కానీ,
సిరలు ధమనుల్లో నింపిన నీ ప్రేమను
కొలిచేందుకు ఏ కొలమానం ఉంది..?

ఎక్కడైతే నేనాగిపోతానో
అక్కడే నా గమ్యం..
ఆ గమ్యమే నువ్వు..!! ❀❀❀



**జరిగిన కార్యక్రమం**





- **11 సెప్టెంబర్, 2022, ఆదివారం**
- **ముఖ్య అతిథిగా డా॥వెల్దండి శ్రీధర్**
- **కవి సమ్మేళనం**
- **'ఆసు' కవితా సంపుటి ఆవిష్కరణ**
- **తెలుగు శిక్షణా తరగతుల నిర్వహణకు హామీ**



ముఖ్య అతిథితో కార్యవర్గ సభ్యులు




ముఖ్యఅతిథి డా॥వెల్దండి శ్రీధర్



యెలిగేటి రాజ్‌కుమార్



సంగెవేని రవీంద్ర



బోగా సహదేవ్

ఆంధ్ర మహాసభలో ఎన్నికల తర్వాత ఏర్పడ్డ నూతన కార్యవర్గ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా **'ఎన్నీల ముచ్చట్లు'** కార్యక్రమం నిర్వహిస్తున్నారు. స్థానిక కవులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమం నూతన కవులకు, స్థానిక కవులకు కవిత్వం పట్ల అభిరుచిని పెంపొందిస్తోంది. ప్రతి నిండు పౌర్ణమినాడు లేదా కొన్ని రోజులు అటూఇటుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం కేవలం కవులకు లేదా సాహిత్య ముచ్చట్లు చెప్పేవారి కోసమే నిర్వహిస్తున్నారు.

అదే కోవలో 11 సెప్టెంబర్ 2022, ఆదివారం నాడు నిర్వహించిన **'ఎన్నీల ముచ్చట్లు'** కార్యక్రమం కోసం తెలంగాణ నుండి ప్రత్యేకంగా కవి, రచయిత, విమర్శకుడు, పరిశోధకుడు **డాక్టర్ వెల్దండి శ్రీధర్** ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాషపై ఆదరణ తగ్గిపోతున్న తరుణంలో ముంబై లాంటి తెలుగేతర ప్రాంతంలో ఆంధ్ర మహాసభ తెలుగు భాషా పరిరక్షణ కోసం చేస్తున్న కృషి అభినందనీయమని..' అన్నారు. 'అంతేగాకుండా.. ముంబైలో తెలుగు కవుల నుంచి మంచి కవిత్వం వస్తుండడం సంతోషంగా ఉందని..' ఆయన కొనియాడారు. 'ముఖ్యంగా కవితలు రాసేందుకు అనేక మంది కవులు ముందుకు రావడం చూస్తూంటే తెలుగు భాష భద్రంగా ఉందనే భరోసా కలుగుతుందని..' అన్నారు. 'ఆంధ్ర మహాసభ లాంటి సంస్థలున్నంత వరకు తెలుగు భాష దినదినాభివృద్ధి చెందుతుందంటూ.. ఆంధ్ర మహాసభ తెలుగు భాష కోసం చేస్తున్న కృషిని' ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్** సభకు స్వాగతం పలికారు. ఆ తర్వాత సభకు సంచాలకులుగా సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర** వ్యవహరించారు. ముందుగా వేదికపైకి ముఖ్యఅతిథి **డా॥వెల్దండి శ్రీధర్‌ను**, అధ్యక్ష స్థానంలోకి **యెలిగేటి రాజ్‌కుమార్‌ను**, ధర్మకర్తల మండలి చైర్మెన్ **బోగా సహదేవ్‌ను**, ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్‌ను** వేదికపైకి ఆహ్వానించారు.


జ్యోతి ప్రజ్వలన చేసిన తర్వాత ముఖ్యఅతిథి **డా॥వెల్దండి శ్రీధర్‌ను** ఆంధ్ర





ముఖ్యఅతిథి డా॥వెల్దండి శ్రీధర్‌ను సన్మానిస్తున్న బోగా సహదేవ్, యెలిగేటి రాజ్‌కుమార్, వేముల మనోహర్, సంగెవేని రవీంద్ర (కు నుండి ఎ)



పోతు రాజారాం



గాలి మురళీధర్



గట్టు నర్సయ్య


సిరిపురం రాజేశం


కట్టెకోల మల్లేశం


వాసాల కిషన్


డా॥తాటి నరహరి


గుండారి శ్రీనివాస్

మహాసభ తరపున శాలువా, పుష్పగుచ్ఛం, మెమొంటోతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ **బోగా సహదేవ్** మాట్లాడుతూ, **'తెలుగు భాషను నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న వారికి ప్రత్యేకంగా తెలుగు తరగతుల్ని ఏర్పాటు చేస్తామని..'** అన్నారు. సభాధ్యక్షులు **యెలిగేటి రాజ్‌కుమార్** మాట్లాడుతూ, **'ప్రతి నెలా సాహిత్య కార్యక్రమం నిర్వహిస్తామనీ, భాషా ప్రేమికులు, సాహితీవేత్తలు, కవులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని..'** విజ్ఞప్తి చేశారు.

సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర** మాట్లాడుతూ, **'మహారాష్ట్రలో శతాధిక తెలుగు కవులున్నారనీ, అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో తగినంత గుర్తింపు పొందలేకపోతున్నారనీ, పత్రికలు తెలుగేతర ప్రాంతాల్లో ఉన్న కవుల కోసం ఏదైనా ప్రత్యేకంగా శీర్షికలు నిర్వహించి ప్రోత్సహించాలనీ, దాంతో పాటే ఉత్తమ ప్రవాస తెలుగు కవుల కోసం రెండు రాష్ట్రాల తెలుగు ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ప్రకటించాలని..'** కోరారు.

మరోవైపు ఆంధ్ర మహాసభ జీవిత సభ్యులు **వాసాల కిషన్** మాట్లాడుతూ, **'ఆంధ్ర మహాసభ కేవలం మహాసభ ఆవరణలోనే కాకుండా, థాణే, భీవండి, నవీ ముంబైతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించాలనీ, ఎన్నీల ముచ్చట్లు కూడా వివిధ ప్రాంతాల్లో ఉన్న సంఘాల్లో నిర్వహిస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని..'** అభిప్రాయపడ్డారు.

ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర** స్పందిస్తూ.. **'ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేందుకు ప్రయత్నం చేస్తామనీ..'** హామీ ఇచ్చారు. ఇదిలా వుండగా తెలుగు భాషా సాహిత్యాలపై తెలుగు ప్రముఖులైన **కట్టెకోల మల్లేశం, సిరిపురం రాజేశం, పోతు రాజారాం** తదితరులు ప్రసంగించారు.

### కవి సమ్మేళనం నిర్వహణ:

ఆ తరువాత జరిగిన కవి సమ్మేళనంలో డాక్టర్ తాటి నరహరి, చింతకింది శంకర్, యు.కె.మేఘ, కట్టరాజు, గుర్రపు కిషన్, గుండారి శ్రీనివాస్, గాలి మురళీధర్, గుబ్బల శ్రీనివాస్,



డా॥వెల్దండి శ్రీధర్ రచించిన ఆసు కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నాగేల్ల దేవానంద్, గుర్రం బాలరాజు, చిలుక వినాయక్, రాచర్ల మధుసూధన్, గట్టు నర్సయ్య, తదితరులు తమ తమ కవితల్ని వినిపించారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్త పోతు రాజారాం, గాలి మురళీధర్, గట్టు నర్సయ్య, కోశాధికారి బింగి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు జక్కని శ్రీనివాస్, తాళ్ళ లక్ష్మణ్, డా॥ గుజ్జేటి కృపేందర్, కార్యవర్గ సభ్యులు చిల్వేరి గంగాదాస్, కొక్కుల రమేశ్, వాసాల గంగాధర్, వీరబత్తిని సత్యనారాయణ, అల్లె శ్రీనివాస్, సదుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**పుస్తకావిష్కరణ:**

ఈ కార్యక్రమంలో భాగంగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥వెల్దండి శ్రీధర్ రాసిన **'ఆసు'** అనే కవితా సంపుటిని సభాధ్యక్షులు యెలిగేటి రాజ్‌కుమార్, చైర్మెన్ బోగా సహదేవ్ సంయుక్తంగా ఆవిష్కరించారు. చితికి పోతున్న చేనేత కార్మికుల కష్టాలను, కడగండ్లను ఈ కవితా సంపుటిలో హృద్యంగా ఆవిష్కరించారు వెల్దండి శ్రీధర్. ఈ సందర్భంగా డా॥వెల్దండి శ్రీధర్ మాట్లాడుతూ, 'నా ఈ కవితా సంపుటి 'ఆసు' ను ముంబై ఆంధ్ర మహాసభ వేదికపై ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందనీ, ఈ అవకాశం కల్పించిన ఆంధ్ర మహాసభ నిర్వాహకులకు ధన్యవాదములు' అని అన్నారు.

ఈ ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమానికి సంయుక్త కార్యదర్శి జక్కని శ్రీనివాస్ వందన సమర్పణ గావించారు.



చింతకింది శంకర్



గుబ్బల శ్రీనివాస్



యు.కె.మేఘ



నాగెల్ల దేవానంద్



కట్టరాజు ఊషన్న



గుర్రపు కిషన్



చిలుక వినాయక్



రాచెర్ల మధుసూధన్



గుర్రం బాలరాజు



సంయుక్త కార్యదర్శి జక్కని శ్రీనివాస్

జరిగిన కార్యక్రమం



# తెలుగు భాషాదినోత్సవ వేడుకలు

- **18 సెప్టెంబర్, 2022, ఆదివారం**
- **ముఖ్య అతిథిగా ఎం.నారాయణ శర్మ**
- **పుస్తక పరిచయాలు, ప్రసంగాలు**
- **రచయితలకు ఆర్థిక సహాయం**

## తెలుగేతర ప్రాంతాల్లోనే తెలుగు బతుకుతోంది

– ఎం.నారాయణ శర్మ

తెలుగు భాషా పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన ఆంధ్ర మహాసభలో తెలుగుకు పెద్ద పీట వేయాలనీ ప్రస్తుత కార్యవర్గం నిర్ణయంలో భాగంగా, 18 అక్టోబర్ 2022, ఆదివారం నాడు మహాసభ సభా ప్రాంగణంలో, **గిడుగు రామ్మూర్తి పంతులు (29 ఆగస్ట్), కాళోజీ నారాయణరావు (9,సెప్టెంబర్)** గార్ల జయంతులను పురస్కరించుకొని **'తెలుగు భాషాదినోత్సవాలు'** ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ నుండి విచ్చేసిన ప్రముఖ రచయిత, విమర్శకుడు, కవి **ఎమ్.నారాయణశర్మ** మాట్లాడుతూ, **'తెలుగు నుంచి మనం దూరం అవుతున్నామేమో కానీ, తెలుగు మన నుంచి దూరం కావడం లేదు.. మన మూలాల్లోనే తెలుగు ఉన్నప్పుడు మనం ఏ దేశమేగినా, ఏ ప్రాంతంలో స్థిరపడ్డా తెలుగు మన లోలోన సజీవంగా కదులుతూనే ఉంటుంది..'** అన్నారు. అంతేగాక, **'తెలుగు రాష్ట్రాల్లో కంటే ఎక్కువగా తెలుగేతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలుగు భాష పట్ల అభిమానం పెరిగిపోతోంది..'** అని అన్నారు.**'ఆ కోవలోనే ముంబై ఆంధ్ర మహాసభ కూడా తెలుగు భాషా, సాహిత్యాల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని..'** ఆయన అన్నారు.

తొలుత ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్ సభకు స్వాగతం పలికారు. ముఖ్యఅతిథి **నారాయణ శర్మ**తో పాటు గౌరవ అతిథిగా మహాసభ సీనియర్ సభ్యులు **ఎ.ఎస్.ఆర్.కృష్ణప్రసాద్** వేదికనలంకరించారు. వారితో పాటు అధ్యక్షులు **సంకు సుధాకర్,** ట్రస్టీ చైర్మెన్ **బోగా సహదేవ్,** సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర,** ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్** కూడా వేదికపై ఆసీనులయ్యారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యఅతిథి ఎం.నారాయణ శర్మ



అధ్యక్షుడు **సంకు సుధాకర్**



చైర్మెన్ **బోగా సహదేవ్**



సాహిత్య, క్రీడా ఉపాధ్యక్షుడు **సంగెవేని రవీంద్ర**



ప్రధాన కార్యదర్శి **వేముల మనోహర్**



తురగా జయశ్యామల



డా॥తాటి నరహరి



గాలి మురళీధర్



జిల్లా గోవర్ధన్



గాజుల నర్సారెడ్డి



తోట సుదర్శన్



సావిత్రి రంజోల్కర్



పోతర్ల కార్తీక్

ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర** నిర్వహణలో సాగిన ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథి, గౌరవ అతిథుల్ని సభ తరపున పుష్పగుచ్ఛం, శాలువా, మొమెంటోతో ఘనంగా సన్మానించారు.

అధ్యక్షులు **సంకు సుధాకర్** మాట్లాడుతూ, **'ఈ మరాఠీ గడ్డపై తెలుగు భాషా సాహిత్య, కళల వికాసానికి స్థాపించబడిన ఆంధ్ర మహాసభ గత తొమ్మిది దశాబ్దాలుగా అందుకోసం నిరంతరం పాటుపడుతోందనీ, తెలుగు రచయితలకు, సాహిత్యానికి పెద్ద పీట వేస్తోందని..'** అన్నారు.

చైర్మెన్ **బోగా సహదేవ్** మాట్లాడుతూ, **'మహారాష్ట్రలో తెలుగు రచయితలెవరైనా పుస్తకాలు అచ్చు**



ముఖ్యఅతిథితో కార్యవర్గ సభ్యులు కవులు, రచయితలు

**వేయించుకోవాలనుకుంటే ఆంధ్ర మహాసభ అందుకు ఆర్థికంగా సహకరిస్తుందనీ, తెలుగు రచయితల్ని ప్రోత్సహించడానికి, తెలుగు భాషా పరిరక్షణకు ఆంధ్ర మహాసభ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందనీ..'** అన్నారు.

గౌరవ అతిథి **ఎ.ఎస్.ఆర్.కృష్ణప్రసాద్** మాట్లాడుతూ, **'ముంబైలో ఆంధ్ర మహాసభ, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ తెలుగు భాషా పరిరక్షణ కోసం రెండు మూల స్తంభాలుగా నిలిచి ఉన్నాయనీ, నేటి ముంబై తెలుగు రచయితల్లో ఎక్కువ శాతం ఆంధ్ర స్కూల్లోనే చదివారని..'** అన్నారు.

**పత్ర సమర్పణలు:**

ఈ కార్యక్రమంలో భాగంగా **'ముంబైలో తెలుగు సంఘాలు–భాషా సేవలు'** అనే అంశంపై **జిల్లా గోవర్ధన్**, **'ముంబైలో తెలుగు సాహిత్యం'** అనే అంశంపై ప్రముఖ రచయిత్రి **తురగా జయశ్యామల**, **'కాళోజీ నారాయణరావు–తెలంగాణ యాస'** అనే అంశం పై కథా రచయిత **డా॥తాటి నరహరి**, **'గిడుగు రామ్మూర్తి–వ్యవహారిక భాష'** అనే అంశంపై **గాలి మురళీధర్** చేసిన పత్ర సమర్పణలు సభికుల్ని ఆకట్టుకున్నాయి.

**పుస్తక పరిచయాలు**

తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇటీవల ప్రచురించిన ముంబై రచయితల పుస్తకాలను ప్రముఖ కవి, రచయిత, సంపాదకులు, మహాసభ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర** విశ్లేషణాత్మకంగా పరిచయం చేశారు.

**డా॥తాటి నరహరి** రచించిన **'34 గోఖలేరోడ్ నార్త్'** అనే కథా సంపుటి, **చింతకింది శంకర్** రచించిన **'నానీ స్వగతాలు'** అనే నానీ సంపుటిని, **సావిత్రి రంజోల్కర్** రాసిన **'కాలం మాట్లాడుతుంది'** అనే కవితా సంపుటిని, **దోజ్ఞశ్రీ మణిపూసలు** అనే ప్రక్రియలో రచించిన కావ్యాన్ని, **గుబ్బల శ్రీనివాస్** రచించిన **'మట్టి గాజులు'** అనే కవితా సంపుటిని, **జక్కని గంగాధర్** రచించిన **'జక్కనార్య శతకం'** ను సభా వేదికగా పరిచయం చేశారు.



ముఖ్య అతిథి నారాయణ శర్మ



గౌరవ అతిథి కృష్ణప్రసాద్



వందన సమర్పకులు
**జక్కని శ్రీనివాస్**

తొలుత **తోట సుదర్శన్, గాజుల నర్సారెడ్డి, సావిత్రి రంజోల్కర్, పోతర్ల కార్తీక్** పాడిన పాటలు సభికుల్ని అలరింపచేశాయి.

ఆద్యంతం ఆసక్తికరంగా జరిగిన ఈ సభలో ధర్మకర్తలు **గాలి మురళీధర్, కస్తూరి హరిప్రసాద్, గట్టు నర్సయ్య,** పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు **యెలిగేటి రాజ్ కుమార్,** సంయుక్త కార్యదర్శులు **జక్కని శ్రీనివాస్, తాళ్ళ లక్ష్మణ్,** కార్యవర్గ సభ్యులు **అల్లె శ్రీనివాస్, అల్లె శంకరయ్య, చిల్వేరి గంగాదాస్, కొక్కుల రమేశ్, జిందం భాస్కర్, సదుల రమేశ్, వీరబత్తిని సత్యనారాయణ,** తదితరులతో పాటు అనేక మంది తెలుగు ప్రముఖులు, భాషాభిమానులు పాల్గొన్నారు.

పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్** సభకు వందన సమర్పణ గావించారు. ❋❋❋

## ❋ రచయితలకు విజ్ఞప్తి ❋

**ఆంధ్ర మహాసభ తరపున వెలువడుతున్న ఈ దర్పణం మాసపత్రిక ద్వారా స్థానిక రచయితలకు ఒక వేదికను కలిగిస్తోంది. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ.. కొన్ని సూచనలిక్కడిస్తున్నాం..**

- ❋ రచయితలు కథలు, కవితలు, వ్యాసాలు లాంటి వేవైనా పంపించవచ్చు.
- ❋ స్వీయరచనలై ఉండాలి.. ఒకవేళ అనువాదాలైతే ఆ విషయం రాతపూర్వకంగా తెలుపాలి.
- ❋ రచనలతో పాటు ఫోటో, హామీ పత్రం, చిరునామా, సెల్‌ఫోన్ నంబర్ కూడా పేర్కొనాలి.
- ❋ రచనల ప్రచురణ పట్ల ఎలాంటి ఉత్తరప్రత్యుత్తారాలు, ఫోన్ సంభాషణలేవీ ఉండవు.

**మహాసభ జీవిత సభ్యులకు సూచనలు:-**

- ❋ మీ పుట్టిన రోజు లేక మీ చిన్నారుల పుట్టిన రోజులు మాకు ఒక నెల ముందే ఫోటోతో సహా పంపించి నట్లయితే ఉచితంగా ప్రచురిస్తాం.
- ❋ మీరేదైనా రంగంలో ఏదైనా విజయం సాధిస్తే తప్పకుండా తెలపండి.. ప్రచురిస్తాం..

**దర్పణం మనందరి పత్రిక.. ఆదరించండి..!!**



# పల్లవించవా నా గొంతులో..

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా..

- 24 సెప్టెంబర్, 2022, శనివారం
- ముఖ్య అతిథిగా కె.వరలక్ష్మి
- అలరించిన బాలు పాటలు

## ఘనంగా ఎస్పీ బాలు వర్ధంతి



ముఖ్య అతిథి కె.వరలక్ష్మిని పరిచయం చేస్తున్న డా॥రాధా మోహన్





గాయకులు, గాయకీమణులు



కె.వరలక్ష్మితో కార్యవర్గ, మహిళా శాఖ సభ్యులు



కార్యవర్గ సభ్యులు, కళాకారులు



ముఖ్య అతిథిని సన్మానిస్తున్న కార్యవర్గ సభ్యులు

ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో గాన గంధర్వుడు స్వర్గీయ **ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి వేడుకలను** ఘనంగా నిర్వహించారు. ఎస్పీ బాలు వర్ధంతిని పురస్కరించుకుని శనివారం **'పల్లవించవా నా గొంతులో..'** పేరుతో మెగా మ్యూజికల్ నైట్ సినిమా పాటల విభావరిని నిర్వహించారు.

ఆంధ్ర మహాసభ అడిటోరియంలో సాంసఋతిక విభాగం ఉపాధ్యక్షురాలు **డా॥రాధా మోహన్**, సంయుక్త కార్యదర్శి **తాళ్ళ లక్ష్మణ్** ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా శాఖ మాజీ అధ్యక్షురాలు **కె.వరలక్ష్మి** విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సంకు సుధాకర్ మాట్లాడుతూ, **'మహాసభ కళలకు, సాహిత్యానికి ఎప్పుడూ పెద్ద పీటనే వేస్తోందనీ, స్థానిక కళాకారులను ప్రోత్సహించేందుకు ఎల్ల వేళలా ముందుంటుందని, దీన్ని కళాకారులు, కవులు సద్వినియోగం చేసుకోవాలని..'** పిలుపునిచ్చారు.

ముఖ్యఅతిథి **కె.వరలక్ష్మి** మాట్లాడుతూ, **'తన భర్త కె.ఎస్.కృష్ణమూర్తి మహాసభకు ఆర్థిక వనరుల కోసం చేసిన సాయం గురించి..'** వివరించారు. ఆయన చేసిన సేవల్ని సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షురాలు **రాధామోహన్** కొనియాడారు.



గాయకులు, గాయకీమణులు



గాయకీమణులు

కార్యక్రమంలో ముందుగా స్థానిక గాయకులు **గంజి రవీందర్** ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. అనంతరం స్థానిక గాయకులు **అల్లె మధుసూధన్, జిల్లా కోమల్, గట్టు నర్సయ్య, బూస వెంకటేశ్, ప్రతీశ్ వద్వానా, వేముల రాంచందర్,** తదితరులు తమదైన శైలిలో పాటలు ఆలపించి ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేశారు.

గాయకులు పవన్ **కుమార్, పూర్ణిమ, పోలా త్రినాథ్, విలేజ్ సింగర్ బేబి, మానస, మహేశ్వరి, రామ్, టి.సతీశ్, గంగాధర్, బి.ఇ.వి సత్యనారాయణ బాలు** పాడిన పాటలు పాడి శ్రోతల్ని ఆహ్లాదపరిచారు.

ఈ సందర్భంగా గాయనీ గాయకుల్ని ముఖ్యఅతిథి **కె.వరలక్ష్మి** ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నగర, ఉపనగరాల్లోని నలు మూలల నుంచి **బాలు** అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు **పోతు రాజారాం, మహాసభ అధ్యక్షుడు** సంకు సుధాకర్, **ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్, ఉపాధ్యక్షులు యెలిగేటి రాజ్‌కుమార్, సంగెవేని రవీంద్ర** తదితరులు పాల్గొన్నారు.

❀❀❀

**మంచి పద్యం**

సేకరణ: **నెమాని ప్రసాద్**
93218 86873

**సముద్ర వసనే దేవి**
**పర్వత స్తన మండలే**
**విష్ణుపత్ని నమఃతుభ్యం**
**పాద స్పర్శ క్షమస్వ మే**

మనము ఉదయం నిద్రనుండి లేవగానే భూదేవికి నమస్కరిస్తూ చెప్పుకోవలసిన ప్రార్థనా శ్లోకమిది.

సముద్రముచే కప్పబడినదానా..! పర్వతములు అనే స్తనములు కలదానా..! విష్ణుపత్నీ..! నీకు నమస్కారములు.. నా పాదములతో నిన్ను తాకుతున్నాను.. దానికి నన్ను క్షమించమ్మా..! ఇది ఈ శ్లోకం భావం.

మన సనాతన సంస్కృతి ఎంత గొప్పదో ఇలాంటి చిన్న చిన్న శ్లోకాలు కూడా చెబుతాయి.. నీతిని బోధించే తెలుగు పద్యాలు కానీ, సంస్కృత శ్లోకాలు కానీ పిల్లలకు నేర్పిస్తే ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అకృత్యాలు కొన్ని తగ్గే అవకాశం ఉంది.




మహిళా శాఖ ఆధ్వర్యంలో..

# దసరా సంబురాలు

- 29 సెప్టెంబర్, 2022, గురువారం
- బొమ్మల కొలువు, ఆట పాటలు
- బతుకమ్మ వేడుకలు, పసుపు కుంకుమ

ఆంధ్ర మహాసభలో, మహిళా శాఖ ఆధ్వర్యంలో 29 సెప్టెంబర్, 2022, గురువారం నాడు దసరా సంబురాలు, బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంగా మహాసభ మహిళా కార్యవర్గంతో పాటు వివిధ రంగాల మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహాసభ ఆవరణలో మహిళా శాఖ అధ్యక్షురాలు బెహరా లలిత, కార్యదర్శి అపరాజిత, ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరిగాయి. తొలుత పి.వరలక్ష్మి ఆలపించిన గణపతి స్తుతితో కార్యక్రమం ప్రారంభమైంది.

కార్యక్రమంలో భాగంగా, బొమ్మల కొలువు, అలాగే బొడ్డుపల్లి కమలాదేవి సౌజన్యంతో పసుపు-కుంకుమ కార్యక్రమం జరిగింది. రకరకాల పూలతో అందంగా బతుకమ్మను తయారు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, చుట్టూ తిరిగారు. భవిష్యత్తులో మహిళా ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందుతారనీ మహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్ ఉద్ఘాటించారు.

ఈ వేడుకల్లో మహిళా శాఖ సభ్యులు మేఘమాల, పిల్లమారపు పద్మ, ఇ.విజయలక్ష్మి, గుండు శోభ, నక్క సునంద, మిట్టపెల్లి మమత, గుండేటి వెంకటలక్ష్మి, దుడుక అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

❀❀❀



మహిళా శాఖ సభ్యులు



బొమ్మల కొలువు-మహిళా శాఖ సభ్యులు

## జరుగబోయే కార్యక్రమాలు

## ఉత్తమ విద్యార్థుల సన్మానం



**6** నవంబర్, 2022న మహాసభ ప్రాంగణంలో ఉత్తమ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరుగునుంది. విద్యార్థుల్ని ప్రోత్స హించడానికి ప్రతి సంవత్సరం విద్యార్థులను ఘనంగా సన్మానించే పరంపర ఆంధ్ర మహాసభలో ఎన్నో ఏండ్లుగా కొనసాగుతోంది. అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో 75 శాతం, పన్నెండవ తరగతిలో 70 శాతంకు మించి మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ॥లు 5 వేలు..**

**రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ॥లు 3 వేలు..**

**మూడవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ॥లు 2 వేలు**

నగదు పురస్కారంతో పాటు .. సన్మానం పొందిన విద్యార్థులందరికీ కానుకలు, సన్మానం, సర్టిఫికెట్లు బహుకరించనున్నారు.. ముఖ్యఅతిథులు, పుర ప్రముఖులు, పెద్దలెందరో పాల్గొనే ఈ కార్యక్రమానికి విద్యార్థులు స్వయంగా వచ్చి, సన్మానాన్ని అందుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి.

## సాంస్కృతిక కార్యక్రమాలు



**27 నవంబర్,2022** రోజున మహాసభ సభాగృహంలో **'కన్యకా పరమే శ్వరి'** నాటక ప్రదర్శన ఉంటుంది. **తెలుగు రాష్ట్రాల** నుండి వచ్చే కళాకారులతో నిర్వ హించే ఈ **నాటకం, నృత్యాలు, పద్యాలతో ముంబై తెలుగు ప్రేక్షకుల్ని అలరిస్తుందని** ఆశి స్తున్నాం. మిగతా వివరాలు ముమ్ముందు ప్రతి ఒక్కరికి సామాజిక మాధ్య మాల ద్వారా తెలియచేయబడుతుంది. మహాసభ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించబడే ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొని విజయవంతం చేయాలనీ మనవి.

## ద్విభాషా కవి సమ్మేళనం

### సాహిత్య, క్రీడా విభాగ కార్యక్రమాలు:



మరాఠీ, తెలుగు భాషలకు అవినాభావ సంబంధం ఉంది. మూడున్నర శతాబ్దా లుగా ఈ మరాఠీ నేలపై తెలుగువారు జీవనోపాధి పొందడమే కాకుండా, సాహిత్యానికి ఎంతో సేవ చేశారు. ఎందరో తెలుగువారు మరాఠీలో రాసి ప్రసిద్ధి పొందారు. ఈ మరాఠీ, తెలుగు భాషల మధ్య సమన్వయం పెంచాలనే ఉద్దేశ్యంతో **'ద్విభాషా కవి సమ్మేళనం'** నిర్వహించాలని నిర్ణయించడమైనది.

మరాఠీ కవితల్ని తెలుగులోకి, తెలుగు కవితల్ని మరాఠీలోకి అనువదించి.. కవితా పఠనం చేయడం జరుగుతుంది. మరాఠీ, తెలుగు కవుల ఈ అపూర్వ సమ్మేళనానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే మీ అందరికీ అందచేయబడుతుంది.

**సాహిత్యాన్ని అభిమానించండి..! సంస్కారాన్ని పెంచండి..!!**

## ఎన్నీల ముచ్చట్లు

**ప్రతి నెలా నిండు పౌర్ణమినాడో, లేక ఒకట్రెండు రోజులు ముందో వెనకో 'ఎన్నీల ముచ్చట్లు' నిర్వహించడం జరుగుతుంది. ఈ నెలవారి కార్యక్రమంలో స్థానిక కవులకు పెద్దపీట వేసి, కొత్త కొత్త కవుల్ని వెలుగులోకి తీసుకురావడానికి ఆంధ్ర మహాసభ ప్రయత్నిస్తోంది. ఈ ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమంలో మరాఠీ, తెలుగు, ఇంగ్లీష్‌లో రాసే తెలుగువారందరూ పాల్గొనవచ్చు.**

## జరుగబోయే కార్యక్రమాలు

### క్రికెట్ టోర్నమెంట్



సాహిత్య, క్రీడా విభాగం ఆధ్వర్యంలో త్వరలోనే.. కాస్త వానలు వెనకబడ్డ తర్వాత తెలుగు వారి క్రికెట్ టోర్నమెంట్‌ను భారీ ఎత్తున నిర్వహించేందుకు నిర్ణయం జరిగింది. వర్లీ స్పోర్ట్స్ క్లబ్ లోనే లేదా అందరికీ అనుకూలంగా ఉండే అలాంటి ఏదో ఒక గ్రౌండ్‌లో ముంబై, నవీ ముంబై, భీవండి తదితర ప్రాంతాలకు చెందిన క్రికెట్ టీంలతో ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నారు.

తెలుగు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, వారికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ఆంధ్ర మహాసభ చేస్తున్న ఈ ప్రయాసను అభినందించి, విజయవంతం చేయాలని మనవి.

### ఉచిత మెడికల్ శిబిరం




ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. చికిత్స కంటే ముందు జాగ్రత్తే ముఖ్యమని కూడా ఆ పెద్దలే చెప్పారు. రోగం ముదరక ముందే గుర్తిస్తేత చికిత్స సుళువవుతుంద. మనలో చాలా మంది ఆరోగ్య పరీక్షలు చేసుకునేందుకు బద్ధకిస్తుంటారు. కొందరు ఆర్థికంగా బలహీనంగా ఉండి నిర్లక్ష్యం చేస్తుంటారు.

అందుకే, ఆంధ్ర మహాసభ, సాహిత్య, క్రీడా విభాగం ఆధ్వర్యంలో త్వరలోనే మహిళలకు క్యాన్సర్ డిటెక్షన్ పరీక్షలతో సహా ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, ఉచితంగా మందులు పంపిణీ చేసే కార్యక్రమం త్వరలోనే నిర్వహించాలనీ కార్యవర్గ సమావేశంలో తీర్మానించబడింది. ముంబైలో ఏ ప్రాంతంలో, ఏ రోజు నిర్వహించబడుతుందో ఆ వివరాలన్నీ మీకు త్వరలోనే అందిస్తాం.

### కార్తీక దీపోత్సవం




ఆంధ్ర మహాసభ మహిళా శాఖ ఆధ్వర్యం లో తేది: **14 నవంబర్, 2022 రోజున** కార్తీక దీపోత్సవం కార్యక్రమం జరుగనుంది. హైందవ సాంప్రదాయంలో కార్తీక మాసానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని కార్తీక పౌర్ణమి అంటారు. కార్తికేయ దేవుని పేరు మీద ఈ పండగను జరుపుకుంటారు. కార్తీక పౌర్ణమి నాడు శివాలయాల్లో, ఆధ్యాత్మిక భక్తి కేంద్రాల్లో భక్తిపూర్వకంగా, కన్నుల పండగగా దీపాలు వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు సూర్యాస్తవ ుయం వరకు ఉపవాసం పాటిస్తారు.

ఆంధ్ర మహాసభలో నిర్వహించబోయే ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని మహిళా శాఖ అధ్యక్షురాలు బెహరా లలిత, కార్యదర్శి టి.అపరాజిత మనవి చేశారు.

## కథా రచయిత డా॥తాటి నరహరిగారికి సాహితీ పురస్కారం



**ముంబైలో వర్లీ ప్రాంతంలో ప్రముఖ వైద్యుడిగా సేవ లందిస్తున్న డా॥తాటి నరహరిగారికి ఒంగోలుకు చెందిన కళా మిత్ర మండలి తెలుగు లోగిలి వారి జాతీయ పురస్కారాన్ని ప్రకటించారు. సంస్థ 16 వార్షికోత్సవంలో భాగంగా 27 నవంబర్ 2022రోజున నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డు ను డా॥తాటి నరహరిగారికి అందించనున్నారు.**

**తెలుగేతర రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు కు చెందిన తెలుగు సాహితీవేత్తలకు ఈ అవార్డుల్ని బహుకరించనున్నారు. డా॥ తాటి నరహరిగారు ఇటీవలే వెలువరించిన '34 గోఖలే రోడ్ నార్త్' కథా సంపుటికి 'శ్రీసీతాదేవి నాగేశ్వరరావు స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం' పేరుతో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.**

**ఈ విషయాన్ని కళామిత్ర సంస్థ వ్యవస్థాపకులు నూనె అంకమ్మరావు ఒక ప్రకటనలో తెలిపారు.**

# ముంబయిలో తెలుగు పత్రికలు- చరిత్ర



- సంగెవేని రవీంద్ర
99871 45310

ప్రగతిశీల సమాజంపై పత్రికల ప్రభావం ఎంతో ఉంటుందన్న వాస్తవాన్ని ప్రపంచం ఏనాడో గుర్తించింది. పత్రికలు లేని సమాజాన్ని ఊహించడం చాలా కష్టం. పత్రికలు లేకుండా సామాజిక స్పృహ ఊపిరిపోసుకోదు. పత్రికలు లేకుండా జ్ఞానసముపార్జన సాధ్యం కాదు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజాఉద్యమాలకు పత్రికలే అప్రత్యక్ష రక్షణ కోటలు.


**'ఒక దేశాధ్యక్షుడిగా ఉండే కంటే, ఒక పత్రికా సంపాదకుడిగా ఉండేందుకే నేనిష్టపడతాననీ'** ఓ మహనీయుడు అన్నాడంటే పత్రికల ప్రాధాన్యత సమాజంపై ఎంత బలంగా ఉందో అంచనా వేయవచ్చు. పాలకుల కంటే పత్రికలే ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**1695లో ముంబైలో అడుగు మోపిన** తెలుగువారు క్రమంగా ఎదిగి, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తమ కంటూ ఒక స్థానాన్ని ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవడం తో పాటు కొన్ని పత్రికల్ని కూడా నిర్వహించారు. మహారాష్ట్రలో ఆ కాలంలో తెలుగు ముద్రణా వ్యవస్థ లేకపోవడం వల్ల తెలుగు భాషని మరాఠీ లిపిలో ముద్రించి తెలుగు పత్రికల్ని నడిపేవారు.

1887లోనే **'తెలుగు మిత్ర'** అనే వారపత్రిక **డా॥ఈరాల ఇస్పతి** సంపాదకత్వంలో వెలువడేది. ఈ వార పత్రికలో తెలుగు రాజుల చరిత్రల్ని, తెలుగు భాషా, సాహిత్య వ్యాసాల్ని ప్రచురించేవారు. 1892లో పడాల ఈరయ్య సంపాదకత్వంలో **'సత్యనిర్ణయ్'** అనే పత్రిక వెలువడింది. ఇందులో మహారాష్ట్రలోని తెలుగు వారి స్థితిగతులు, తెలుగు ప్రముఖుల పరిచయాలు, తెలుగు భాషాఔన్నత్యం గురించి రాసిన వ్యాసాలను ప్రముఖంగా ప్రచురించేవారు.

1915లో షోలాపూర్‌కు చెందిన **జక్కల్ విఠల్‌రావు** స్వీయ సంపాదకత్వంలో **'తెలుగు సమాచార్'** అనే మాసపత్రికను వెలువరించేవారు. ఇందులో ఆంధ్రదేశ చరిత్ర, తెలుగు భాషా సాహిత్యాల వివరాలు, అప్పుడప్పుడు తెలుగు వారికి చెందిన విషయాల్ని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో కూడా ప్రచురించేవారు. 1921లో ఆర్థిక ఇబ్బందుల వల్ల మూతబడ్డ ఈ పత్రిక తిరిగి 1925లో పునఃప్రారంభం కావడం విశేషం. 1926లో సుప్ప శంకర్‌రావు సంపాదకత్వంలో **'ఆంధ్రసేవక్'** అనే మాస పత్రిక వెలువడేది. ఇందులో సంచలనాత్మక వ్యాసాలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ఒకవైపు తెలుగు వారి గొప్పతనానికి చెందిన వ్యాసాలు ప్రచురిస్తూనే, మరోవైపు తెలుగువారిలోని జాడ్యాన్ని, అనైక్యతను ఎండగట్టే వ్యాసాలు కూడా ప్రచురించేవారు. ఈ పత్రిక ఎంతో పాఠకాదరణ పొందింది.

**తెలుగు పంచ్** అనే పత్రిక **తోట లక్ష్మణ్** సంపాదకత్వంలో వెలువడేదని చెబుతుంటారు కానీ ఎక్కడ్నుండి వెలువడేదనే వివరాలు తెలియరాలేదు. అయితే ఈ పత్రిక గురించి **తెలుగు సమాచార్** పత్రికలో వచ్చిన వ్యాసం వల్ల ఈ పత్రిక మనుగడ సాగించిందనే విషయం మాత్రం తెలిసింది. ఈ పత్రికలో వ్యాసాలన్నీ ఆధ్యాత్మిక రంగానికి చెందినవే ఉండేవి. **వెన్నెల నర్సింగయ్య** అనే తెలుగు భాషాపరిజ్ఞానం లేని వ్యక్తి, తెలుగు భాషపై ఉన్న అత్యంత అభిమానంతో తన స్వీయ




అలనాటి పత్రికలు

సంపాదకత్వంలో **తెలుగు సంగ్రామం'** అనే పత్రికను ప్రచురించేవాడు. ఈ పత్రికలో తెలుగువారి వీరగాథల్ని ప్రత్యేకంగా ప్రచురించి తెలుగు వారి పరాక్రమాన్ని మరాఠీయులకు అవగతం చేసేవాడు.

**మహాంధ్ర త్రైమాస పత్రిక:**

తెలుగు భాషా, సాహితీ, కళలను పరిరక్షించేందుకు ఏర్పాటైన ఆంధ్ర మహాసభ ప్రస్తుతం భవనాలకు స్థలాన్ని కెటాయించిన అప్పటి **ముంబై మున్సిపల్ కమీషనర్ సోమంచి యజ్ఞన్న శాస్త్రి** ముంబై తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన ఆంధ్ర మహాసభకు అధ్యక్షులుగా కూడా సేవలందించారు. ఆయన హయాంలోనే **'మహాంధ్ర'** అనే త్రైమాస పత్రికను స్వీయ సంపాదకత్వంలో వెలువరించేవారు. సరైన ఆధారాలు లభించలేదుకానీ, 1980, 90 దశకంలో దాదాపు దశాబ్దం పాటు ఈ **మహాంధ్ర త్రైమాస పత్రిక** వెలువరిందంటారు. ఈ పత్రికలో తెలుగు వారి చరిత్ర, కథలు, కవితలు తో పాటు ఎన్నో శీర్షికలు నిర్వహించేవారు.

**లుప్తమైన తెలుగు పత్రికలు**

ఎందుకో తెలియదు కానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముంబైలో కానీ, మహారాష్ట్రలోని మరే నగరంలో కానీ తెలుగు పత్రికల ఉనికి మాయమైంది. తెలుగు పత్రికా రంగం అకస్మాత్తుగా మూగవోయింది. ఆ మధ్యకాలంలో **చేరాల నారాయణ** అనే వ్యక్తి **'కలయిక'** అనే తెలుగు మాసపత్రికను ముంబై కేంద్రంగా ప్రచురించినప్పటికీ, నాలుగైదు సంచికల తర్వాత అది ఆగిపోయింది. తెలుగు వారు తెలుగు పత్రికల కోసం పూర్తిగా స్వరాష్ట్రం పైనే ఆధారపడాల్సి వచ్చింది.

ఆధునిక సమాచార రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల తర్వాత ముంబై తెలుగువారికి కూడా తెలుగు దిన పత్రికలపై అభిరుచి పెరగసాగింది. స్వరాష్ట్రానికి చెందిన రాజకీయ, సామాజిక, సాహితీవార్తల పట్ల ఆసక్తి కనబరచడం ఆరంభించారు. అప్పటికే తెలుగు రాష్ట్రమంతా వ్యాపించిపోయిన **'ఈనాడు'** దిన పత్రికను ప్రత్యేకంగా విమానం ద్వారా ముంబైకి తెప్పించుకునే ఏర్పాట్లు జరిగిపోయాయి. అయితే ఉదయం రావాల్సిన పత్రిక సాయంత్రమో, మరోనాడు రాసాగింది. అయినప్పటికీ ముంబైలో తెలుగు దినపత్రిక చదవడం అనేది ఒక గౌరవం సూచకంగా మారింది.

**ఈనాడు దిన పత్రిక ముంబై ఆగమనం**


2002 నుండి ముంబై లో **'ఈనాడు'** పత్రిక వెలువడడం అసంఖ్యాక తెలుగు పాఠకులను ఆనందోత్సాహాలకు గురిచేసింది. **ఈనాడు** పత్రిక రావడంతో ముంబై తెలుగువారిలో సమాచార లోపం తొలిగిపోయింది. దశాబ్దాలుగా ముంబైలోనే వుంటున్నప్పటికీ పరస్పర సంబంధాలు నెలకొల్పుకోలేకపోయిన తెలుగుసంస్థల వార్తలు ఈనాడులో చదివి, సంస్థాగత సంబంధాలను కొత్తగా ఏర్పాటు చేసుకునేందుకు **ఈనాడు** అప్రత్యక్షంగా దొహదపడింది.

తెలుగు వారికి చెందిన వార్తల్ని **ఈనాడు** ప్రముఖంగా ప్రచురించడం వల్ల తమ తమ సంస్థల్లో జరిగే కార్యక్రమ వివరాలు రాష్ట్రవ్యాప్తంగా తెలుపాలనే కాంక్షతో తెలుగు సంస్థలు, ప్రముఖ తెలుగు వ్యక్తులు **ఈనాడుకు** సమాచారం అందించసాగారు. ఆ వార్తల ప్రచురణ వల్ల తెలుగువారిలో ఐకమత్యం పురివిప్పుకోసాగింది. ముంబై తో పాటు **బీవండి, పుణే, శిరిడీ** తదితర నగరాలకు చెందిన వార్తలు కూడా తెలియరావడంతో ఆయా నగరాలతో ముంబై తెలుగు వారికి ఆత్మీయ సంబంధాలు ఏర్పడసాగాయి. **ఈనాడు** పాత్రికేయులు కూడా తెలుగువారికి అందుబాటులో ఉంటూ, తెలుగు వార్తలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఆ పత్రిక తెలుగువారి ఆదరణాభిమానాల్ని కొల్లగొట్టింది. **ఈనాడు** తెలుగు వారి హస్తభూషణంగా మారింది. కానీ, ముంబై పాత్రికేయాకాశంలో ఉజ్వలంగా ఒక వెలుగు వెలిగిన **ఈనాడు** కరోనా కాటును తట్టుకోలేకపోయింది. లాక్‌డౌన్‌లో ఆగిపోయిన ముంబై ఈనాడు ఎడిషన్ మళ్ళీ తెరుచుకోలేకపోవడం ఒక చారిత్రక విషాదం..!

**సాక్షి రంగప్రవేశం**

2008లో **సాక్షి** తన అవిర్భావం తొలి రోజు నుండే ముంబై తెలుగుపాఠకుల్ని అలరించేందుకు కంకణం కట్టుకుంది. ఆధునిక టెక్నాలజీతో, అంతర్జాతీయ ప్రమాణాలతో, పూర్తి రంగుల పేజీలతో, పాత్రికేయ విలువలతో అన్ని వర్గాల పాఠకుల్ని అలరించేలా ముస్తాబై వచ్చిన **సాక్షిని** తెలుగు పాఠకులు అప్పటికప్పుడే గుండెకు హత్తుకున్నారు. **సాక్షి** ముంబై తెలుగువారి మానసపుత్రికగా మారింది.

అప్పటి వరకు వెలుగు చూడని తెలుగు సంస్థల పరిచయాన్ని రెగ్యులర్‌గా ప్రచురించి ఆయా సంస్థలకు గొప్ప గుర్తింపు తెచ్చిపెట్టడంతో **సాక్షి** పట్ల తెలుగు పాఠకుల అంచనాలు పెరగసాగాయి.





నేడు పక్షపత్రిక




మార్పు మాసపత్రిక




ముంబై వన్ పక్షపత్రిక



దిక్సూచి ఆన్‌లైన్ మాసపత్రిక

అందుకు తగ్గట్లే తెలుగు వారికి చెందిన మామూలు వార్తల్ని కూడా ప్రచురించి అందరినీ ఆకట్టుకుంది. **ఫ్యామిలీ** పేరుతో ప్రతిరోజు అందించే అనుబంధ పత్రిక తెలుగు కుటుంబాల్లోని మహిళలకు,వృద్ధులకు, యువతకు ఎంతో ఉపయోగకరమైన సమాచారాన్ని అందించ సాగింది. ఆదివారం అందించే **ఫన్‌డే పత్రిక** ప్రతి పాఠకుడి వారాంతంలో అనివార్య పఠనీయ పత్రికగా అభిమానం సంపాదించుకొంది. **సాక్షిని** చదవడం వల్ల తెలుగు పాఠకులు కొత్త అనుభూతికి లోనయ్యారు. బడుగు, బల హీన వర్గాల తెలుగువారి వార్తల్ని కూడా ప్రముఖంగా ప్రచురించడం వల్ల **సాక్షి** తెలుగువారి అభిమాన పత్రికగా ముంబైలో స్థానం సంపాదించుకుంది.

తెలుగు పాఠకుల్లో వచ్చిన మార్పు ఏమిటంటే... **ఈనాడును** చదివేవారంతా **సాక్షిని** చదవడం మొదలెట్టారు కానీ, **ఈనాడును** మాత్రం వదల్లేదు. అంటే పాఠకుల్లో తెలుగు పత్రికల్ని చదివే అలవాటు పెరిగిపోయింది. ఇది గొప్ప మార్పు..!

కరోనా కాలంలో **ఈనాడు** తో పాటు **సాక్షి** కూడా ఆగిపోయినప్పటికీ, ఈనాడు శాశ్వతంగా మూతబడిపోతే, **సాక్షి** మాత్రం పున:ప్రారంభమై తెలుగు పాఠకులకు కాస్త ఊరట కలిగించింది. **సాక్షి** ఇంకా కొనసాగుతూనే ఉంది. ముంబైలో కనీసం **సాక్షి** దినపత్రికైనా ఎల్లకాలం కొనసాగాలనే కోరుకుందాం.

**నేడు ఆవిర్భావం**

**ఈనాడు, సాక్షి** లాంటి బలమైన పత్రికలు నిలదొక్కుకున్న ముంబై నగరంలో **'నేడు'** అనే అచ్చమైన రాష్ట్రేతర తెలుగు దినపత్రిక ఊపిరిపోసుకుంది. అత్యంత ధైర్య సాహసాలతో ఈ పత్రికని **ఏ.ఎమ్.రెడ్డిగారు** తీసుకు వచ్చారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు తెలుగు పాఠకుల్ని అలరించిన ఏకైక స్థానిక తెలుగు దినపత్రిక **నేడు.**

పరిమితమైన వనరులతో, అపరిమితమైన ధైర్యసాహసాలతో **ఎఎమ్ఆర్ పతాకం** పై ముంబై తెలుగు వారికి సుపరిచితులైన వ్యక్తి, **ముంబై ఆంధ్ర మహాసభకు ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా** సేవలందించిన తెలుగువారి శ్రేయోభిలాషి **ఎ.మల్లికార్జునరెడ్డి** ప్రారంభించిన **'నేడు'** పత్రికా పరంగా పాఠకుల్ని ఆకట్టుకున్నప్పటికీ, ఆర్థికపరమైన ఇబ్బందుల్ని తట్టుకోలేకపోయింది. అందుకే ప్రారంభించిన రెండు సంవత్సరాల లోపే అది ఆగిపోయింది. ఇంకాస్త కఠినంగా చెప్పాలంటే ముంబై తెలుగు భాషాభిమానుల నిర్లక్ష్య వైఖరికి బలైపోయింది.

**ముంబైవన్ పక్షపత్రిక ప్రారంభం:**

**'నేడు'** దిన పత్రిక మూతబడిన తర్వాత, **ఎ.మల్లికార్జునరెడ్డి,** అదే **ఎఎమ్ఆర్** ఆధ్వర్యంలోనే **'ముంబై వన్'** అనే పక్ష పత్రికను ప్రారంభించారు. ప్రారంభ సంచిక **'నేడు'** పేరుతోనే వెలువడినప్పటికీ, ఆ తర్వాత **'ముంబై వన్'**గా పేరు మార్చుకుంది. ముంబైకి చెందిన **ప్రముఖ రచయిత, కవి సంగెవేని రవీంద్ర ఎడిటర్ ఇంచార్జిగా** వెలువడిన **'ముంబై వన్'** పక్షపత్రిక ఉమ్మడి **ఆంధ్ర ప్రదేశ్‌తో** పాటు **కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ఖరగ్‌పూర్** లాంటి ప్రాంతాలకు చెందిన పాఠకుల్ని కూడా గొప్పగా ఆకట్టుకుంది..

సాహితీ శిఖరాగ్రాలైన **నారాయణరెడ్డి గారు, కె.శివారెడ్డిగారు** లాంటి దాదాపు అందరు తెలుగు అగ్రశ్రేణి కవులతో పాటు, **యండమూరి, పెద్దింటి,** కె.వి.**నరేందర్** లాంటి ఎందరెందరో కథకులు, నవలాకారుల రచనలతో **ముంబై వన్** అశేష తెలుగు పాఠకుల ఆదరణ పొందింది. అయితే, అనూహ్యంగా **ఎడిటర్ ఇంచార్జిగా ఉన్న సంగెవేని రవీంద్రను** యాజమాన్యం పదవి నుండి తొలిగించిన తర్వాత రెండు సంచికలు వెలువడి ఆ తర్వాత ముంబైవన్ పక్షపత్రిక ఆగిపోయింది

**మార్పు పత్రిక ఆవిర్భావం:**

మహారాష్ట్ర తెలుగు మంచ్ సంస్థాపకులు **గంజి జగన్‌బాబు** తెలుగువారి రాజకీయ సాధికారిత కోసం ఉద్యమిస్తున్న కాలంలో ఒక త్రైభాషిక మాస పత్రికను వెలువరించాలనీ సంకల్పించారు. అందులో తెలుగు విభాగానికి **సంగెవేని రవీంద్ర** సంపాదకులుగా వ్యవహరించారు. కొన్ని నెలల పాటు ఈ **'మార్పు'** పత్రిక క్రమం తప్పకుండా వెలువడినప్పటికీ, పాఠకుల అనాదరణ, ఆర్థిక పరమైన ఇక్కట్ల వల్ల అది ఆగిపోయింది. ఆ రకంగా ఒక రాజకీయ, సామాజిక, సాహితీపరమైన **'మార్పు'** పత్రిక కూడా కనుమరుగైంది.

**దర్పణం మాస పత్రిక:**

ముంబై **ఆంధ్ర మహాసభకు** దాదాపు **95 సంవత్సరాల** చరిత్ర ఉంది. అంతేగాక, ముంబైలో తెలుగువారి మాతృసంస్థగా పేరు పొందింది. ఎందరెందరో మహానుభావులు ఆంధ్ర మహాసభను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళారు. **మూల సిద్ధారెడ్డి, బోగా సహదేవ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా** ఉన్నప్పుడు, **సంగెవేని రవీంద్ర అందులో కో-ఆప్టెడ్ సభ్యుడిగా** ఉండేవారు. కవిగా, రచయితగా పేరున్న **సంగెవేని రవీంద్ర** ప్రతి నెల సభ్యుల కోసం ఒక పత్రికను వెలువరించాలనే సూచనను కార్యవర్గం ఆమోదించడంతో **బోగా సహదేవ్ ప్రధాన సంపాదకులుగా, సంగెవేని రవీంద్ర** సమన్వయ సంపాదకులుగా **'దర్పణం'** అనే పత్రిక ఊపిరిపోసుకుంది.

నలభై శాతం మహాసభ వార్తలకు కేటాయించి, మిగతా పేజీలను సాహిత్యానికి కేటాయిస్తూ కొన్ని నెలల పాటు నిరాటంకంగా వెలువడి సభ్యులతో పాటు తెలుగువారిని అలరించింది. ఆ హయాం ముగిసిన తర్వాత వచ్చిన కార్యవర్గం అప్పుడప్పుడు **'దర్పణం'** వెలువరించేది. అయితే ప్రతి ఎన్నికల సందర్భంలో **'దర్పణం'** పత్రికను క్రమం తప్పకుండా వెలువరిస్తామనే హామీ ఇవ్వడం అన్ని ప్యానెల్స్ వారికి ఆయుధంగా మారడం విశేషం.

జూన్ 2022 లో జరిగిన ఎన్నికల తర్వాత, **సంకు సుధాకర్ అధ్యక్షులుగా, వేముల మనోహర్ ప్రధాన కార్యదర్శిగా, సంగెవేని రవీంద్ర** సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మళ్ళీ **దర్పణం** కొత్త హంగులతో వెలువడసాగింది. ఈ వ్యాసం మూడో సంచికలో ప్రచురణ కాబోతుంది. **సంగెవేని రవీంద్ర** సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడీ పత్రిక ఆంధ్ర, తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాలకు, ప్రభుత్వాఫీసులకు కూడా చేరుతోంది.

## మాదిరెడ్డి కొండారెడ్డికి అరుదైన గౌరవం



నవీ ముంబై, వాషిలోని **'తెలుగు కళా సమితి' ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర మహాసభ ప్రాపర్టీ సబ్ కమిటీ' కన్వీనర్, తెలుగు ప్రముఖుల్లో అగ్రగణ్యులు మాదిరెడ్డి కొండారెడ్డిగారికి** అరుదైన గౌరవం లభించింది.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు **కొండారెడ్డిగారిని 'స్థానిక అడ్వయిజరీ బోర్డ్' సభ్యుడిగా** నియమిస్తూ లిఖితపూర్వక అదేశాలు జారీ చేసింది.

టిటిడి వారు నవీముంబైలో భారీ ఎత్తున శ్రీ వేంకటేశ్వరస్వామి మందిరాన్ని నిర్మిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.. ఈ మధ్యనే ఆ మందిర నిర్మాణం కోసం భూమి పూజ కూడా జరిగింది. త్వరలోనే మందిర నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో **మాదిరెడ్డి కొండారెడ్డిగారిని** ఆ ప్రాజెక్ట్ కోసం స్థానిక అడ్వయిజరీ బోర్డ్ సభ్యుడిగా నియమించడం ముంబై, నవీ ముంబై తెలుగు ప్రజలకు అభిమానకరం.

**కొండారెడ్డిగారి** సారథ్యంలో **బాలాజీ మందిర** నిర్మాణం సక్రమంగా పూర్తి కావాలనీ, ఆ కలియుగ అవతార పురుషుడైన వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆయనకు పుష్కలంగా లభించాలనీ కోరుకుంటూ.. **కొండారెడ్డిగారికి అభినందనలు.. శుభాకాంక్షలు..!** ❊❊❊

**ముంబై తెలుగు సంఘాల్లో జరిగే కార్యక్రమాల వివరాలు ఫోటోలతో సహా పంపించండి..ప్రచురిస్తాం..**

**దిక్సూచి మాస పత్రిక:**

మహారాష్ట్రలో **ఆంధ్ర మహాసభ** తర్వాత అంతే స్థాయిలో పేరు ప్రతిష్టలున్న రెండవ అతిపెద్ద తెలుగువారి సంస్థ **తెలుగు కళా సమితి.**

**నవీ ముంబైలోని వాషిలో** నాలుగు దశాబ్దాల క్రితం స్థాపించబడిన **'తెలుగు కళా సమితి'** అత్యాధునిక తెలుగు సంస్థల్లో అగ్రశ్రేణి సంస్థగా పేరుపొందింది. **బండి నారాయణరెడ్డి అధ్యక్షులుగా, మాదిరెడ్డి కొండారెడ్డి ప్రధాన కార్యదర్శిగా** కొనసాగుతున్నారు. 2018 ఉగాది సందర్భంగా **మహారాష్ట్ర తెలుగువారి శతాధిక కవుల సంచిక** ను వెలువరించారు. ఇందులో మహారాష్ట్రలోని **12 నగరాలకు చెందిన 105 మంది తెలుగు రచయితల** రచనలతో వెలువడిన ఈ సంచిక మహారాష్ట్ర తెలుగువారి చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా నిలిచిపోయింది.

అదే కోవలో **2019 లో 25 మంది కథా రయితలతో** ఒక **'కథా సంపుటిని'** కూడా వెలువరించి, **తెలుగు కళా సమితి** చరిత్రలో ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించుకుంది. ఈ రెండు సంచికలకు **సంగెవేని రవీంద్ర సంపాదకులుగా** వ్యవహరించడం కూడా ఒక విశేషమే..!

ఆ తర్వాత సాహిత్యాభివృద్ధి కోసం **తెలుగు కళా సమితి 'దిక్సూచి'** అనే ద్వైమాసిక పత్రికను ముద్రించడం ప్రారంభించింది. ఈ **దిక్సూచి** పత్రికకు కూడా **సంగెవేని రవీంద్రనే** సంపాదకులుగా వ్యవహరించారు. మూడు సంచికల తర్వాత కరోనా ప్రపంచాన్నే కట్టిపడేసిన నేపథ్యంలో **'దిక్సూచి'** పత్రిక కూడా అనివార్యంగా ఆగిపోయింది.

అయితే, **ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి కొండారెడ్డి** చొరవతో కరోనా తగ్గుముఖం పడుతున్న సంధికాలంలో **'దిక్సూచి'ని** ఆన్‌లైన్ మాసపత్రికగా మార్చి, అప్పట్నుంచి ప్రతినెలా తప్పకుండా వెలువడుతోంది. పూర్తి రంగుల్లో ఇప్పటి వరకు **23 సంచికలు వెలువడ్డ 'దిక్సూచి'** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు పాఠకుల్ని ఆకట్టుకుంటోంది. తెలుగు సాహితీ రంగంలోని ప్రముఖుల రచనలతో, వివిధ రకాల శీర్షికలతో, వినూత్నంగా వెలువడుతున్న **దిక్సూచి** విశ్వవ్యాప్త తెలుగు పాఠకుల అభిమాన పత్రికగా మారిపోతోంది. **మాదిరెడ్డి కొండారెడ్డి సంకల్ప బలంతో**, ఆర్థికపరమైన ఇబ్బందుల్ని లెక్కచేయకుండా ప్రతినెలా క్రమం తప్పకుండా వెలువడుతున్న **దిక్సూచికి** సంపాదక బాధ్యతలు **సంగెవేని రవీంద్ర** వహిస్తున్నారు.

రాన్రానూ ముంబైలో తెలుగు పత్రికా పాఠకులు తగ్గిపోతున్నారు. అయితే తెలుగు భాషా విస్తరిస్తోంది, ఆధునిక సోషల్ మీడియా వల్ల ఎందరెందరో యువతీ యువకులు వాట్సాప్‌లాంటి యాప్‌ల్లో తెలుగును విస్తృతంగా రాస్తున్నారు. **దర్పణం, దిక్సూచి** లాంటి పత్రికల్ని, **సాక్షి** లాంటి దిన పత్రికల్ని కూడా చదువుతూనే ఉన్నారు.

కాగా, తెలుగు పాఠకుల సంఖ్య ఇంకా పెరగాలి. మహారాష్ట్రలో కోటి మంది తెలుగు మూలాలున్నట్టు చెబుతున్న సందర్భంలో తెలుగు పత్రికలు ఇంకా ఇంకా రావాలంటే తెలుగు చదివే వారి సంఖ్య పెరగాలి. మరి, ఆశించడంలో తప్పు లేదు కదా..!! ❋❋❋

ధర్మకర్తగా

## సంకు సుధాకర్ ఎంపిక



**ఆంధ్ర మహాసభ అధ్యక్షులు, తెలుగు ప్రముఖులు సంకు సుధాకర్‌గారు ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న పద్మశాలి నిత్యాన్నదాన సత్రానికి ధర్మకర్తగా ఎన్నికయ్యారు. ఇటీవలే వారణాసిలో పద్మశాలి సంఘం తరపున 835 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అక్కడ ఆరంతస్తులలో 60 గదుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. 9 అక్టోబర్ 2022న యజ్ఞాన్ని నిర్వహించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భవన నిర్మాణానికి సంకు సుధాకర్ గారు విరాళంగా ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలు అందించారు.**


**మర్నాడు అంటే 10 అక్టోబర్ 2022న జరిగిన సర్వసభ్య సమావేశంలో 40 మంది ప్రముఖుల్ని ధర్మకర్తలుగా ఎంపిక చేశారు. అందులో ముంబైకి చెందిన ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు సంకు సుధాకర్‌ను కూడా ఒక ధర్మకర్తగా ఎంపిక చేశారు.**

**వారణాసిలో నిర్మాణం కావించే ఈ పద్మశాలి నిత్యాన్నదాన సత్రం లాంటి భారీ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తి చేసేందుకు దేశవ్యాప్తంగా ఉన్న పద్మశాలి ప్రముఖుల్లో నుంచి ఎంపిక చేసిన ధర్మకర్తల్లో సంకు సుధాకర్ ఒకరు కావడం పట్ల ముంబైలోని పలువురు పద్మశాలి ప్రముఖులు అభినందనలు అందించారు.** ❋❋❋

**దర్పణం**
చదవండి.. చదివించండి..!

**అవినాభావం**


# తెలుగు మరాఠీ భాషల సంబంధ బాంధవ్యాలు



## సోమంచి యజ్ఞన్న శాస్త్రి

సకల భాషలకు జనని సంస్కృతంబు అని **శ్రీనాథ మహాకవి** అన్నా, తెలుగు సంస్కృత భాషా కుటుంబానికి చెందినదని చాలా మంది విశ్వసించినా, తెలుగు నిజానికి ద్రావిడ భాషా కుటుంబానికి చెందినదేననీ, కానీ సంస్కృత పదాలను యథాతథంగా తెలుగులో ప్రవేశపెట్టడం వల్లా, తెలుగు మార్గ సాహిత్యమంతా సంస్కృత ప్రభావితమై, సంస్కృత సమాసాలని గర్భస్థం చేసుకోడం వల్ల, సంస్కృతం నుంచి జనించిన భాషే తెలుగు అన్న భ్రాంతిని కలిగించగలిగినది. కానీ, ద్రవిడ భాషాజన్యమై, సంస్కృత భాషని వినియోగించుకుని వికసించినది **తెలుగు భాష అని శాస్త్రజ్ఞుల** నిర్ధారణ.

**మహారాష్ట్రీయులు పంచ ద్రావిడులలో ఒకరని,** మహారాష్ట్రులు అంగీకరిస్తున్నారు. కానీ, మరాఠీ భాష మాత్రం ద్రవిడ కుటుంబానికి చెందినది కాదనీ, సంస్కృత భాషా కుటుంబానికి చెందిన భాష అని శాస్త్రజ్ఞుల నిర్ణయం. అయితే **మరాఠీ, పాలి, అర్ధ మాగధి, మహారాష్ట్రి, పైశాచి అన్న అపభ్రంశ రూపాల నుంచి ఏర్పడినది కానీ, నేరుగా సంస్కృతం నించి ఏర్పడినది కాదనీ,** శాస్త్రజ్ఞుల అభిప్రాయం.




పరిశోధనాత్మకంగా పరిశీలిస్తే, ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన తెలుగు భాష మీద సంస్కృతానికి ఉన్నంత ప్రభావం, తెలుగులో ఉన్నంత సంస్కృత పద, సమాస స్వీకృతి, సంస్కృత భాషా కుటుంబానికి చెందినదని నిర్ధారితమైన మరాఠీ భాషలో లేదనే చెప్పుకోవాలి. అపభ్రంశ భాషల ప్రభావము, మాటల కలయిక, మరాఠీలో చాలా హెచ్చు. వీటిలో అర్ధమాగది ప్రభావం చాలా హెచ్చు.

తెలుగులో కూడా **పాలీ, పాకృత పదాలు** చోటు చేసుకున్నాయి. దాని మూలంగా **మరాఠీ, తెలుగు భాషలకి కొంత సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయనీ శాస్త్రజ్ఞులు** గుర్తిస్తున్నారు. ఆంధ్ర శాతవాహనులు మహారాష్ట్రలో పైఠాను నగరం నించి కొంత కాలం పాలించారు. ఆనాటి **'తెలుగు'** రూపం పూర్తిగా తెలియదు కానీ, **అప్పటి ప్రాకృత, పైశాచీ భాషల రూపాలు, మరాఠీ భాషా వికాసానికి పునాది** అయ్యాయి.

ఇది ప్రాచీన కాలంలో తరువాత భాషా వికాసంలో **కన్నడ భాషకి** చేరువయింది.

**'రెండింటికి మూల భాష ఒకటే.. సాంఘిక మత విషయాలలోనూ రెండూ ఒక్క మార్గం మీదే పయనించాయి. కన్నడం మాట్లాడే పశ్చిమ చాళుక్యులు తెలుగు దేశాన్ని జయించి, ఇక్కడ రాజ్యం ఏర్పరుచుకున్నారు. శాతవాహనుల కాలం నుంచి క్రమేణా ప్రాకృత సంస్కృతాలు తెలుగు దేశంలో రాజ భాషలయి, పశ్చిమ చాళుక్యులు కాలం నుంచి కన్నడం దేవిడీ భాషగా ఉండేదనిపిస్తున్నది.**

**పశ్చిమ చాళుక్యుల అధికార ప్రభుత్వ తగ్గుముఖం పట్టి రాష్ట్రకుంటుల పై చేయి అయ్యేదాకా, కన్నడమే తెలుగు దేశంలో రాజ్యమేలిందనుకోవచ్చు. క్రీ.శ. 9వ శతాబ్దం నుంచీ కన్నడ ప్రభావం మనగడ్డ మీద తగ్గింది..'** అని **ఆరుద్ర తమ సమగ్రాంధ్ర సాహిత్యం** ఆదిమ యుగంలో పేర్కొన్నారు. మహారాష్ట్ర దేశాన్ని చాళుక్యులు పాలించారు. మొదటి మరాఠీ వాక్యం, నేటి కర్ణాటక దేశంలోని శ్రావన బెళగోళాల్లో లభించింది. **మరాఠీ, కన్నడ భాషలకి సాన్నిహిత్యం ఈ విధంగా ఏర్పడింది.**

తెలుగు **మరాఠీ భాషల సంబంధ బాంధవ్యాలు, కన్నడ భాష ద్వారా కలిగాయో, అంతకు ముందు శాత వాహనుల కాలపు పాలీ, ప్రాకృతాల ద్వారా కలిగినవో** పరిశోధించవలసిన విషయం.

ఏమయితేనేం, మరాఠీ భాష, గ్రంథస్థ భాషగా రూపొందేనాటికి, తెలుగు మరాఠీ భాషలకి సామీప్యత ఏర్పడింది.

**మరాఠీలో** ఆదిగ్రంథంగా పరిగణించబడుతున్న **జ్ఞానేశ్వరి (సంత్ జ్ఞాన్‌దేవ్ క్రీ.శ. 1275-96, విరచితం)** నాటికి తెలుగు ప్రాబల్యం, మరాఠీ మీద వున్నట్లు మరాఠీ భాషావేత్తలు గుర్తిస్తున్నారు. ఆనాటి మరాఠీ భాషలో, కన్నడ పదాలతో బాటు తెలుగు పదాలు, తెలుగు నుడికారం అంతర్భాగమై వుండేవి. **'ఇక్కడ'** అన్న తెలుగు పదం మరాఠీలో **'ఇక్‌డే'** అని ఈనాటికి మరాఠీలో వ్యవహారంలో ఉంది. ఇలాంటివే చాలా తెలుగు పదాలు కొంత రూపాంతరం చెంది, మరాఠీ ఉపయోగంలో వున్నట్టు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఇది కాక, పదాలు ఉకారాంతంగా వుండడం తెలుగు భాషా సంపర్కం వల్ల మరాఠీలో ఏర్పడింది. **'జ్ఞానేశ్వరి'లో 'విఠల్'** కి ఉపయోగించిన పదం **'విఠలు'.** విఠల్ శ్రీకృష్ణుని రూపం. శ్రీకృష్ణుడు రుక్మిణి భర్త కదా..! **'జ్ఞానేశ్వరి'** లో దీనికి వినియోగించిన పదం. **'రకుమాయివరు..'**, ఈ పదాలలో **'ఉ' కారాంతం,** తెలుగు నుడికారమేననీ శాస్త్రజ్ఞులు ఆమోదించారు. ఆధునిక మరాఠీ భాషలో ఈ వాడుక క్రమక్రమంగా అదృశ్యమయింది.

**'జ్ఞానేశ్వరి'** రచనానంతరం, మూడు శతాబ్దాలు, మరాఠీ గ్రంథ రచన అంతా భక్తి వేదాంత సాహిత్యమేననీ చెప్పుకోవచ్చును. అలంకారిక, కళాత్మక దృక్పథంతో రచన పదహారవ శతాబ్దంతోనే ప్రారంభించింది. ఈ విధమైన మరాఠీ రచనకి ప్రోద్బలం, ప్రోత్సాహం, విజయనగర సామ్రాజ్య కాలంలో పరిణితి చెందిన కావ్యరచనా పద్ధతి వల్లనే లభించిందని సాహితీపరుల అభిప్రాయం.

**శివాజీ మహారాజ్ తండ్రి 'శహాజీ'** మైసూర్‌లో కొంత కాలం గడిపారు. శివాజీ కాలంలో ప్రముఖ **'పండిత'** కవిగా ప్రసిద్ధి చెందినవాడు **'వామన పండితుడు' (క్రీ.శ. 1606-1695).** ఈతని కవిత **అలంకార భూయిష్టమైన కవిత తెలుగులో ప్రబంధ కావ్యాల మాదిరివి. ఈయన వ్రాసిన 'ఆఖ్యాన కావ్యాలు'..**

**వామన పండితుడి** సమకాలీనుడు **రఘునాథ పండితుడు,** అనేక కావ్యాలు రచించిన ప్రౌఢ రచయిత. నిజానికి **రఘునాథ పండితుడు** శివాజీ మంత్రులలో ఒకడనీ, తెలుగు కన్నడ దేశాలలో ఆనాటికే పరిణితి చెందిన **చంపూ** కావ్య పద్ధతిని జీర్ణించుకుని, దక్షిణాదినించి, మహారాష్ట్రకి తరలివచ్చి, మరాఠీలో ప్రవేశపెట్టాడనీ, మరాఠీ భాషావేత్తలలో ఒక వాదం ఉంది. అటువంటి రచనలే **'ఆనంద తనయుడు'** అన్న మరో మరాఠీ కవి కూడా చేశాడు. అలంకారిక కావ్యరచనా పద్ధతి, మరాఠీ సాహిత్యానికి తెలుగు అందించిన ఒక అమూల్య



విష్ణుదాస్ భావే



అయ్యవారు రామయ్య

ఆభరణం.

**శివాజీ తమ్ముడు వెంకోజీ,** తంజావూర్‌లో మహారాష్ట్ర రాజ్యం స్థాపించడమూ, అతని తర్వాత రోజులు తెలుగు సాహిత్యాన్ని పోషించడమే కాకుండా, తెలుగులో రచనలు చెయ్యడమూ, చారిత్రక విషయాలు.

ఈ సందర్భంలో, తెలుగు మరాఠీ సాహిత్యానికి అందించిన విశిష్ట రూపం, **'యక్షగానం'** మరాఠీలో, జానపద కళా విశేషాలు, ఆనాటికే ప్రచారంలో వున్నది. **దశావతారి, తమాషా** మొదలయినవి. **'యక్షగానం' యక్షగాన నాటకం'** సాహిత్య రూపంలో గానీ, ప్రదర్శన రూపంలో గానీ, మహారాష్ట్రీయులకు తెలియదు. తంజావూర్‌లో మహారాష్ట్ర రాజులు, మరాఠీ కవులు, తెలుగు యక్షగానాలు వీక్షించి, అవగతం చేసుకున్న తరువాత **'యక్షగాన'** రూపం మరాఠీలోనూ ప్రవేశించింది.

తెలుగులోనే కాక తంజావూర్ మహారాష్ట్ర రాజులు మరాఠీ భాషలోనూ చాలా **యక్షగానాలు** వ్రాశారు. మరాఠీ సాహిత్యంలో **దరువులు, గీతాలు,** ఈ విధంగా ప్రవేశించాయి. కర్ణాటక సంగీత బాణీలోనే కాక, ఉత్తర హిందూస్తానీ రాగాలలో కూడా, తెలుగు సాంప్రదాయాన్ని అనుసరించి, **దరువులు గీతాలు** వ్రాయడం వీరు చేర్చిన విశేషం.

అదే విధంగా నేడు **భరత నాట్యమని** ప్రసిద్ధి చెందిన నాట్య పద్ధతికి కూడా తెలుగు పాటల ననుసరించి, మహారాష్ట్ర రాజులు, రచయితలు గీతాలు వ్రాశారు. ఈ రచనలు మొత్తానికి తెలుగు లిపిలో లిఖితమై భద్రపరచడం వల్ల కొన్ని దశాబ్దాల క్రితం వరకు ఇది తిన్నని ప్రచారంలోకి రాలేదు.

గత అయిదారు దశాబ్దాలలోనూ తెలుగు లిపిలో ఉండి మరుగు పడిపోయిన మరాఠీ సాహిత్యం ఎంతో బయట పడి, విమర్శకులని ఆకర్షించింది. **తెలుగు భాష, కావ్య భాషగా, సంగీత భాషగా మరాఠీకి చాలా ఉద్దీపన** కలిగించిందని చెప్పుకోవచ్చును.

ఈ సందర్భంలో మహారాష్ట్రలో చెలరేగిన ఒక వివాదాన్ని కూడా ఉల్లేకించవచ్చును. మరాఠీలో ఆది నాటకం,

**విష్ణుదాస్ భావే** అన్న ఆయన, సాంగ్లీ రాజు ప్రోత్సాహంతో వ్రాసి ప్రదర్శింపచేసిన **'సీతా స్వయంవర్'** నాటకమన్న సంగీత నాటకం (1843) అని చరిత్రకారులు నిర్ణయించారు. **అది సరికాదు.. విష్ణుదాస్ భావేకి** ఒక కన్నడ యక్షగాన ప్రదర్శన వీక్షించగా, **సీతా స్వయంవర్** నాటకం వ్రాయాలన్న స్ఫూర్తి కలిగిందనీ, ఆ కన్నడ యక్షగానానికి, తంజావూర్‌లో వ్రాసి, ప్రదర్శితమైన మరాఠీ యక్షగానాలేననీ, కనుక అది మరాఠీ నాటకానికి ప్రారంభం మరాఠీ యక్షగాన నాటకమేననీ ఇప్పుడు కొందరి వాదన.

ఈ వాదనలో, బలమున్నా లేకపోయినా, **తెలుగు యక్ష గాన నాటకమే, మరాఠీ యక్షగాన రచనకి మాతృక అన్నది నిర్వి వాద అంశం.** అందులో తెలుగు గీత రచన, వాటికి వాడిన కర్ణాటక బాణీ, తెలుగు సంగీతం, మరాఠీ నాటక రంగాన్ని చాలా ప్రభావి తం చేశాయన్న విషయం మాత్రం అందరూ ఒప్పుకుంటున్నారు.

ప్రఖ్యాత నటగాయక శిఖామణి **బాల గంధర్వ** తయారు చేయించుకుని పాడిన పాటలలో కూడా, కేవలం కర్ణాటక బాణీ లనే కాక, తెలుగు మాతృకలనీ పరిశోధకులు వెలికి తీశారు.

**తెలుగులో ఆధునిక నాటక రచనా, ప్రదర్శనలకు మూలం మరాఠీ నాటక సంఘాలు ఆంధ్రదేశంలో సంచరించి చేసిన నాటక ప్రదర్శలనేనన్నది తెలిసిన విషయమే..** అదే విధంగా, మరాఠీ **'నాట్య సంగీతం'** తెలుగు నాటక సంగీతాన్ని చాలా ప్రభావితం చేసింది. ఈ విధంగా నాటక విభాగంలో, ఇచ్చి పుచ్చుకోడం చాలా అల్లు కుపోయింది.

**లిపి:** చాలా కాలం, మరాఠీ రచనలు **'మోడీ'** లిపిలో సాగేవి. **మోడీ లిపి, తెలుగు గొలుసుకట్టు లిపిని పోలి** వుండేదనీ పరిశీలకుల నిర్ణయం. ఈనాడు మరాఠీ సంపూర్ణంగా **దేవనాగరీ** లిపిని ఉపయోగించుకుంటోంది. పూర్వాంధ్ర- కన్నడ లిపిని పోలిన **'మోడీ'** లిపి అంతరించిపోయి వుండవచ్చు కానీ, తెలుగు లిపిలో వ్రాసి, భద్రపరిచిన మరాఠీ సాహిత్యం, ఇటీవలే ప్రచారం లోకి వచ్చి, మరాఠీ సాహిత్యాన్ని సుసంపన్నం చేసింది. కనుక, **మరాఠీ సాహిత్యానికి తెలుగు లిపి** ఎంతో సేవ చేసింది.

ఇటీవలే **నాగపూర్ కేంద్రంగా గల మహారాష్ట్ర విభాగానికి, సోలాపూర్, బొంబాయి కేంద్రాలుగా గల పశ్చిమ మహారాష్ట్రానికి, వేల సంఖ్యలో తెలుగు కుటుంబాలు** తరలి వచ్చాయి. **సైనికులుగా, వస్తువుల సరఫరాదారులుగా, వ్యవసాయదారులుగా, భవన నిర్మాతలుగా, కట్టడపు కూలీలుగా** తెలుగు కుటుంబీకులు వలస వచ్చారు. ఆ రోజులలో తెలుగు విద్యాబోధనకు అవకాశాలు లేన ందువల్ల, మరాఠీ భాష నేర్చుకుని **విద్యావంతులై, ధనార్జన చేసు కోవడమే కాక, రాజకీయ, సాంఘిక రంగాలలో చాలా పేరు** గడిం చుకుని, మరాఠీ సంఘాలని పోషించిన వారు చాలా మంది ఉన్నారు. **పశ్చిమ మహారాష్ట్రంలో కంటే, నాగపూర్ ప్రాంతంలో (విదర్భలో) ఈ విధంగా స్థిరపడిన తెలుగువారు, కేవలం సాంఘిక, రాజ కీయ రంగాలలోనే కాక, సాహిత్య రంగంలో కూడా పేరు గడించు కున్నవారు ఉన్నారు.** పశ్చిమ మహారాష్ట్రంలో సాంఘిక సంస్కర్త గా **మహాత్మా పులే** అనుయాయిగా, అమోఘమైన సేవ జేసి పేరు గడించుకున్న ప్రముఖుడు **రామయ్య వెంకయ్య అయ్యవారు.. తెలుగు వాడు. కాపు తెగలో, వైష్ణవం స్వీక రించినవారు, అయ్యవారు అన్న పదం ఆనాడు పేరుకు చేర్చుకునే వారట.** ఆ విధంగా చదువు నేర్చిన **రామయ్య అయ్యవారు, మహాత్మ పులేకి** కుడి భుజమై నిలిచి సేవ చేశాడు.

మహారాష్ట్రంలో, ముఖ్యంగా నాగపూర్ ప్రాంతంలో **'వార్' అన్న నామధేయం గలవన్నీ తెలుగు కుటుంబాలే.. 'కన్నంవార్'** గారు **మహారాష్ట్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా** పదవి నిర్వహించారు. **రాజకీయ సాంఘిక రంగాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్న తెలుగు వారినెందరినో పేర్కొనవచ్చును. మరాఠీలో చక్కని వక్తలుగా పేరు గడించారు. సాహిత్య రంగంలో గణనకెక్కిన వారు లేకపోలేదు.** నాటక రచయితగా ప్రసిద్ధి చెందిన **'ఎల్కుంచివార్' ఈ సంద ర్భంలో ప్రముఖంగా పేర్కొనదగిన వ్యక్తి. సంచలనాత్మక, ప్రయో గాత్మక నాటక రచయితగా ఎల్కుంచి వార్ చాలా ప్రఖ్యాతి గడించాడు.**

తెలుగు కుటుంబాలు, ఆర్థికంగా మహారాష్ట్రకి స్తోమత కలిగించాయి. తెలుగు కుటుంబాలకి చెందిన వ్యక్తులు, మరాఠీ భాషని, సాహిత్యాన్ని సుసంపన్నం చేయడం ప్రారంభిం చారు. మరాఠీ భాషనుంచి, నాటక సాహిత్యం, కథా సాహిత్యం తెలుగులోకి ప్రవేశించింది.

ఈ సంబంధ బాంధవ్యాలు మరింత పెరగాలి.

**(మహాంధ్ర త్రైమాస పత్రిక, మే-జూన్ 1991 నుండి పునఃప్రచురణ)**

❋❋❋

## సోమంచి యజ్ఞన్న శాస్త్రి

**సోమంచిగారు ఒక దార్శనికుడైన ప్రభుత్వ అధికారి. ముంబై మున్సిపల్ కమీషనర్‌గా ఉంటూ అన్ని రాష్ట్రాల ప్రజల అభివృద్ధి కోసం పనిచేసిన ఉన్నతాధికారి. ప్రవృత్తి రీత్యా కవి, రచయిత, ముఖ్యంగా హాస్యరచ యితగా, నాటకకర్తగా పేరుపొందారు. ఆయన ఉద్యోగంలో ఉన్నప్పుడే ఆంధ్ర మహాసభతో పాటు దక్షిణాది రాష్ట్రాల అన్ని సంస్థలకు స్థలాన్ని కెటాయించి జనం గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. పలు తెలుగు స్కూళ్ళకు అనుమతులు ప్రదానం చేశారు. తెలుగు ప్రజలన్నా, తెలుగు భాషన్నా ఆయనకు వల్లమాలిన అభిమానం. అందుకే ఎన్నో తెలుగు కార్యక్రమాల్లో పాల్గొనేవారు. తెలుగువారి సమస్యల్ని పరిష్కరిం చేవారు. శాస్త్రిగారు గనుక ఆంధ్ర మహాసభకు హిందూ కాలనీ, దాదర్ లో స్థలాన్ని కెటాయించనట్లయితే నేడు తెలుగు వారికి అంత గొప్ప సంస్థ దక్కేది కాదు. సోమంచి యజ్ఞన్న శాస్త్రిగారు ముంబై తెలుగువారి గుండెల్లో శాశ్వత చిరునామా ఏర్పాటు చేసుకున్నారు. జోహార్లు..!!**


సంస్మరణ

# బహుముఖ ప్రజ్ఞాశాలి.. భవిష్యత్ దార్శనికుడు

# కాళోజీ నారాయణరావు

కొందరు చరిత్ర చదువుతూ ఉంటారు.. మరి కొందరు చరిత్రను సృష్టిస్తారు. చరిత్ర చదివేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు కానీ, చరిత్ర సృష్టించాలంటే సమాజం పట్ల, జీవితం పట్ల, పరిసరాల పట్ల ఎంతో ముందు చూపు ఉండాలి. వ్యక్తిగత జీవితం ఆదర్శంగా ఉండాలి. చేసే ప్రతి పని, మాట్లాడే ప్రతి మాటా ఆదర్శవంతంగా ఉండాలి. తాను నమ్మిన సిద్ధాంతాల పట్ల నిఖార్సయిన చిత్తశుద్ధి, పట్టుదల ఉండాలి. బహుముఖీన దూరదృష్టి ఉండాలి.

అలాంటి అరుదైన వ్యక్తుల కోవలోకి వస్తారు **కాళోజీ నారాయణరావుగారు.**



తన శ్వాసలో, ధ్యాసలో తెలంగాణానే నింపుకున్న **కాళోజీ** నిజానికి పుట్టింది కర్ణాటక రాష్ట్రంలో.. అయితే కాళోజీ కుటుంబ మూలాలు మహారాష్ట్రలో ఉండడం మరో విశేషం కాగా జీవితం మొత్తం తెలంగాణా కోసం తపించడం అద్భుతమైన అంశం.

**కాళోజీ రంగారావు, రమాబాయమ్మల** రెండవ కుమారుడైన **కాళోజీ** అసలు పేరు.. **రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాస రామరాజ్'..** కర్ణాటక రాష్ట్రంలోని **రట్టహళ్ళి** గ్రామంలో 1914, సెప్టెంబర్ 9 నాడు జన్మించారు. అసలు పేరు ఏదైనా **'కాళన్న'** గా తెలుగు ప్రజలు.. ముఖ్యంగా తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు.

**కాళోజీ** అంటే రాజకీయ, సామాజిక, సాహిత్య చైతన్యాల సమాహారం. తెలంగాణ జీవిత చలనశీలి. బాల్యం నుండే కాళోజీ ప్రశ్నించడానికి అలవాటు పడ్డాడు. ధిక్కారం ఆయన స్వరంలో, గళంలో, కలంలో మోగుతూనే ఉండేది. నిజాం నిరంకుశ పాలనపై కలాన్ని ఎక్కుపెట్టిన **ప్రజాకవి కాళోజీ.**

స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్న ఆత్మగౌరవ పతాకం ఆయన. పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణకు అంకితమిచ్చిన త్యాగధనుడు. జీవితమంతా పోరాటాల్లో మమేకమైన **కాళోజీ కాళన్నగా** పరిణామం చెందడం ఒక చారిత్రక ఘట్టం. మన మాజీ ప్రధాన మంత్రి **పి.వి.నరసింహా రావు** గారిని సైతం **'ఏరా'** అని పిలిచేంత చనువున్న మహోన్నతమైన వ్యక్తి **కాళోజీ.**

కాళోజీ తెలంగాణ భాష, యాసలను తరతరాలకు తెలిసే విధంగా రచనలు చేశారు. రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడం లో దిట్ట. తన కవితల ద్వారా పేదలు, తెలంగాణ ప్రజల ఆవేదన, ఆగ్రహాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు.

1944లో జనగామ, నల్లగొండ ప్రాంతాలలో రైతు కూలీలపై అణచివేతకు, ప్రత్యేకించి **ఆరుట్ల లక్ష్మీనరసింహా రెడ్డిపైన** జరిగిన దౌర్జన్యకర సంఘటనలకు ప్రతి స్పందించి **'కంచెయే చేనును మేయు చుండగా/ కాంచకుండుటింకెన్నాళ్ళు / దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకుని / దొరలై వెలిగేదెన్నాళ్ళు / బాధలు పెట్టి పలుకనీయని / పాపుల భయమింకెన్నాళ్ళు / పగటి దోపిడుల నాపగలేని / ప్రభుత్వమండేదెన్నాళ్ళు / దౌర్జన్యం ఎదిరించక మనకీ / దాసోహం ఇంకెన్నాళ్ళు..** అంటూ ప్రతిఘటించడం నేర్పాడు.

1946లో వరంగల్ కోటలో **హయగ్రీవాచారి**

నాయకత్వంలో తలపెట్టిన **జాతీయ పతాకావిష్కరణోత్సవాన్ని** ఆపాలనీ **రజాకార్లు** నానా భీభత్సం సృష్టించారు. వారిపై వీరోచితంగా పోరాడిన **మొగిలయ్యను** దారుణంగా హత్య చేశారు.

ఈ సందర్భంలోనే **శబ్దానుశాసన గ్రంథాలయ వేదికపై** నిలుచున్న పసిబాలున్ని పొడిచి అతని పేగుల్ని కత్తులకు తగిలించి ఊరేగించారు. మరికొంత కాలానికి **డా॥నారాయణరెడ్డి** అనే వైద్యున్ని పాశవికంగా హత్య చేశారు. ఈ రజాకార్ల అమానుష చర్యలను నిరసిస్తూ **కాళోజీ 'నగ్నసత్యాలు'** అనే కవిత రాశాడు. **రక్షణకు ఏర్పడ్డ బలగము / రక్కసుల పక్షంబు చేరిన / రాక్షసుల ఇష్టానుసారం / రాజ్యమును నడిపించిన / పట్టపగలే పట్టణంలో పట్టి / పౌరుల కొట్టి చంపిన...** తీరును ఖండించారు.

1946లో కమ్యూనిస్ట్ పార్టీని నిజాం ప్రభుత్వం నిషేదించినప్పుడు **ప్రజా సంస్థపై పగ సాధించిన / ఫలితము తప్పక బయటపడున్ / నిక్కుచు నీల్గే నిరంకుశత్వం / నిల్వలేక నేలను గూలున్ /..** అని రాశాడు. 1948 లో గుల్బర్గా జైల్లో ఉన్నప్పుడు **రజాకార్లు** జనగాం తాలూకాలోని **బైరాన్‌పల్లి గ్రామ ప్రజలపై** మూకుమ్మడిగా జరిపిన అత్యాచారాల వార్తలను చదివి ఆవేదన చెందిన కాళోజీ, **మన కొంపలార్చిన మన స్త్రీల చెరిచిన/ మన పిల్లలను చంపి మనలను బంధించిన / మానవాధములను మండలాధీశులను / మరచిపోకుండా గురుతుంచుకోవాలె / కసి ఆరిపోకుండా బుసు కొట్టు చుండాలె / కాలంబు రాగానే కాటేసి తీరాలె / తిట్టిన నాల్కలను చేపట్టి కోయాలె / కొంగు లాగిన వేళ్ళ కొలిమిలో పెట్టాలె / కన్నుగీటిన కళ్ళ కారాలు చల్లాలె / కండ కండకు కోసి కాకులకు వెయ్యాలె..'** అని ఆక్రోశించాడు. ఇవన్నీ **కాళోజీ నా గొడవలో నిక్షిప్తం...** తెలంగాణ ప్రజలందరికీ **నా గొడవ**

కవితా దర్పణం

# అవని

- గుబ్బల శ్రీనివాస్



89066 97777

కోట్ల పాద ముద్రలను
కొండ బరువునూ, కుంభ వృష్టినీ
తెల్లారిన ఉషోదయాలనూ
పూలపై జన్మించే కీటకాలనూ
భరిస్తూ..ప్రేమిస్తూ
అవని మౌనంగా నడుస్తోంది..
పుడమి ఎప్పుడూ అంతే
నీలాగానో నాలాగానో కాదు
గంభీరంగా ఒక్కోసారి
బిడ్డకు వొక తల్లి ఇచ్చే నమ్మకంలా..

మాట్లాడే నది మాదిరి
మౌనంగా నిలబడిన కడలి తీరుగా
భూమికి మరో ప్రత్యామ్నాయంలేదు..

అవని ఎప్పుడూ స్థిరంగా కనిపించే
ఒక మట్టి ముద్ద
అనంత జీవకోటిని ప్రసవించే అమ్మ..!! ❋❋❋



## సభ్యులకు కొన్ని సూచనలు

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే మాకు వెంటనే రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు, విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు, విశ్లేషణలు, సమీక్షలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే తగిన మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యలాంటి రంగాల్లో ఏవైనా అవార్డులు, రివార్డులు పొందినట్లయితే మాకు తెలియరాయండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- సభ్యులకు చెందిన పెళ్ళిరోజులు, పుట్టిన రోజుల గురించి ముందస్తుగా మాకు తెలియచేస్తే ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యుల కుటుంబాలకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.
- న్యాయసంబంధిత వాదోపవాదాలన్నీ ముంబై న్యాయాలయాల వరకే పరిమితం.

**ఈ దర్పణం పత్రిక ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆకాంక్ష, ఆశయం.**

అనే గ్రంథం అవశ్యం పఠనీయం.

**కాళోజీ** గొప్ప తెలంగాణా భాషాభిమాని. తెలుగు భాషాభిమాని.. **అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు / సకిలించు ఆంధ్రుడా/చావవెందుకురా../**అని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశాడు. **అన్ని భాషలు నేర్చుకో కానీ నీ మాతృభాషను మాత్రం తప్ప కుండా నేర్చుకొమ్మన్న కాళోజీ నారాయణరావుగారు** తెలుగు జాతికి గొప్ప ఆదర్శనీయుడు.

ఇప్పుడు మనం చూస్తూనే ఉన్నాం.. తెలుగు రాష్ట్రాల్లో కానీ, ఇక్కడ ముంబైలో కానీ, చాలా మంది తల్లిదండ్రులు **'మా పిల్లలకు తెలుగు రాదండి.. అంతా ఇంగ్లీషే'** అని చెప్పుకుంటారు. అదేదో గొప్పతనంగా భావిస్తుంటారు. కానీ, మాతృభాషను మరిచిపోయిన వారికి, ఆ జాతికి ప్రపంచంలో ఎక్కడా సరైన గౌరవం దక్కదు అనేది చరిత్ర చెప్పిన సత్యం.

**ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని భాషలకు చెందిన వారు తమ మనుగడ కోసం పోరాడుతున్న కాలంలో మనం ఉన్నాం.. మన భాషని, మన జాతిని సగర్వంగా చెప్పుకోవడంలో హీన భావన ఉండాల్సిన అవసరం లేదు. ఉంటే ప్రయోజనం లేదు. అందుకే కాళోజీ తన జీవితాంతం తెలుగు భాష కోసం, తెలం గాణ యాస కోసం పరితపించారు.**

**కాళోజీ** తన భాషా సోయిని తెలుగు ప్రాంతాలన్నింటికి కూడా వ్యాపింపజేసిన వ్యవహార దక్షుడు.. **'బడి పలుకుల భాష కాదు.. పలుకుబడుల భాషే కావాలి'** అని వ్యవహారిక భాషకు పెద్ద పీట వేసిన భాషాభిమాని. శతాబ్దపు జీవన ప్రయాణంలో ప్రతి నిమిషం పోరాటాన్ని శ్వాసించి, కవిత్వీకరించిన వ్యక్తి. **'నేను ప్రస్తుతాన్ని/ నిన్నటి స్వప్నాన్ని/ రేపటి జ్ఞాపకాన్ని/..** అని చెప్తూ ఒక్క మాటలో తన వస్తుతత్వాన్ని చెప్తాడు. అలాగే **నవయుగంబున నాజీ నగ్న నృత్యమింకెన్నాళ్ళు..?/ హింస పాపమని ఎంచు దేశమున హిట్లరిత్వమింకెన్నాళ్ళు?** అంటూ తన **ధిక్కారస్వరాన్ని** వినిపించిన **యోధుడు.**

**ఆంధ్ర మహాసభలో** తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా మహామనీషి **కాళోజీ నారాయణరావుగారి** గురించి రెండు మాటలు మాట్లాడే అవకాశాన్ని నాకు కల్పించిన **ఆంధ్ర మహాసభ నిర్వాహకులకు** నా ధన్యవాదములు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన నేపథ్యంలో తెలంగాణ భాషా, యాసల కోసం నిరంతరం తపించిన **కాళోజీగారిని** మరొక్కసారి స్మరిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదములు.

**(ఆంధ్ర మహాసభలో 'తెలుగు భాషా దినోత్సవం' సందర్భంగా రాసిన ప్రసంగ వ్యాసం..)**




**డా॥ తాటి నరహరి**

**93224 00551**


కవితా దర్పణం

# రక్త ప్రళయం


**- దోమల జనార్ధన్**



**97025 88946**


అక్కడ
నిప్పుల వాన కురిసింది
ఎన్నో పసి గుండెలు ప్రేలి
నేలను ఎరుపెక్కించాయి..

క్రూరత్వానికి ఆకలేసి
పైశాచికత్వం నాట్యమాడింది..

రక్షకుడే భక్షకుడై మతి భ్రమించి
బుల్లెట్ల వాన కురిపించి..
ఆ అనాథ పిల్లలపై కర్కశంగా
మారణకాండ సాగించడం
కంచె చేను మేసిన వైనమే..

రక్త ప్రళయం సృష్టించిన
ఆ తుఫానులో కొన్ని దేహాలు
కొట్టుకుపోయాయి..
ఇంకెన్నో గుండెలు విలవిల
కొట్టుకున్నాయి..

జాలి లేని కర్కశత్వం
నెత్తుటి ముద్దలతో ఆకలి తీర్చుకుంది..
కన్నీటితో దాహం చల్లార్చుకుంది..
థాయి నేల రోధించి రోధించి
పసి దేహాలను తన ఒడిలోకి చేర్చుకుంది..!!

**(థాయిలాండ్‌లో శిశు సంరక్షణాలయం కాల్పుల సందర్భంగా..)**



❋❋❋


విషయ పరిజ్ఞానం

# సామెతలు, పలుకుబడులు– అర్ధ వివరణలు

తెలుగులో ఎన్నో సామెతలు, పలుకుబడులు ఉన్నాయి. మనం నిత్యం మాట్లాడే ఎన్నో విషయాలు మనం తెలియకుండానే మాట్లాడుతాం.. పంచభూతాలు.. పురుషార్థాలు లాంటివెన్నో అంటూ ఉంటాం. కానీ నిజానికి పంచభూతాలు, పురుషార్థాలు అంటే నేటి యువతరంలో చాలా మందికి తెలియకపోవచ్చు. అలాంటి వారి కోసమే ఈ అరుదైన సమాచారాన్ని దర్పణంలో పొందు పరుస్తున్నాం.

**దిక్కులు :**

1.తూర్పు 2.దక్షిణం
3.పడమర 4.ఉత్తరం




**మూలలు :**

1.అగ్నేయం 2.నైరుతి
3.వాయవ్యం 4.ఈశాన్యం

**వేదాలు :**




1.ఋగ్వేదం 2.యజుర్వేదం
3.సామవేదం 4.అదర్వణ వేదం

**పురుషార్థాలు :**




1.ధర్మ 2.అర్థ
3.కామ 4.మోక్ష

**పంచభూతాలు :**




1.గాలి 2.నీరు 3.భూమి
4.ఆకాశం 5.అగ్ని

**లలిత కళలు :**



1.కవిత్వం 2.చిత్రలేఖనం
3.నాట్యం 4.సంగీతం 5.శిల్పం

**పంచ గంగలు :**

1.గంగ 2.కృష్ణ
3.గోదావరి 4.కావేరి 5.తుంగభద్ర

**దేవతా వృక్షాలు :**



1.మందారం
2.పారిజాతం 3.కల్పవృక్షం 4.సంతానం
5.హరిచందనం

**పంచోపచారాలు :**

1.స్నానం 2.పూజ 3. నైవేద్యం 4.ప్రదక్షణ 5.నమస్కారం

**పంచామృతాలు :**



1.ఆవు పాలు 2.పెరుగు
3.నెయ్యి 4.చక్కెర 5.తేనె

**పంచలోహాలు :**

1.బంగారం 2.వెండి 3.రాగి
4.సీసం 5.తగరం

**పంచారామాలు :**




1.అమరావతి 2.భీమవరం
3.పాలకొల్లు 4.సామర్లకోట
5.ద్రాక్షారామం

**షడ్రుచులు :**

1.తీపి 2.పులుపు 3.చేదు 4.వగరు 5.కారం 6.ఉప్పు

**అరిషడ్వర్గాలు, షడ్గుణాలు :**




1.కామం 2.క్రోధం 3.లోభం
4.మోహం 5.మదం 6.మత్సరం

**ఋతువులు :**

1.వసంత 2.గ్రీష్మ 3.వర్ష 4.శరద్
5.హేమంత 6.శిశిర

**సప్త ఋషులు :**
1.కాశ్యపుడు 2.గౌతముడు
3.అత్రి 4.విశ్వామిత్రుడు
5.భరధ్వాజ 6.జమదగ్ని 7.వశిష్టుడు




**తిరుపతి సప్తగిరులు :**
1.శేషాద్రి 2.నీలాద్రి 3.గరుడాద్రి
4.అంజానాద్రి 5.వృషభాద్రి 6.నారాయణాదాద్రి 7.వేంకటాద్రి


**సప్త వ్యసనాలు :**
1.జూదం 2.మద్యం 3.దొంగతనం 4.వేట 5.వ్యభిచారం
5.దుబార ఖర్చు 6.కఠినంగా మాట్లాడడం

**సప్త నదులు :** 1.గంగ 2.యమున 3.సరస్వతి 4.గోదావరి
5.సింధు 6.నర్మద 7.కావేరి

**నవ ధాన్యాలు :**
1.గోదుమ 2.వడ్లు 3.పెసలు
4.శనగలు 5.కందులు
6.నువ్వులు 7.మినుములు
8.ఉలవలు 9.అలసందలు



**నవ రత్నాలు :**
1.ముత్యం 2.పగడం
3.గోమేధకం 4.వజ్రం
5.కెంపు 6.నీలం
7.కనక పుష్యరాగం 8.మరతకం
(పచ్చ) 9.వైఢూర్యం




**నవ ధాతువులు :**
1.బంగారం 2.వెండి 3.ఇత్తడి 4.రాగి 5.ఇనుము 6.కంచు
7.సీసం 8.తగరం 9.కాంతలోహం

**నవ రసాలు :**
1.హాస్యం 2.శృంగారం
3.కరుణ 4.శాంత 5.రౌద్ర
6.భయానకం 7.భీభత్సం
8.అద్భుతం 9.వీర



**నవ దుర్గలు :** 1.శైల పుత్రి 2.బ్రహ్మచారిణి 3.చంద్రఘంటాదేవి
4.కూష్మాండ దేవి 5.స్కందమాత 6.కాత్యాయినీ 7.కాళరాత్రి
8.మహాగౌరి 9.సిద్ధిధాత్రి

కవితా దర్పణం

## నానీలు

- చింతకింది శంకర్



96193 06414

**1.**
జీవితం
నాట్యమాడిస్తుంది
డప్పులు కొట్టేవారు
దగ్గరి వాండ్రే..!

**2.**
జీవితంలో
సంతోషపు డేరాలెన్నో
దేవుడి డేరాలో
శాశ్వత సుఖముంది..

**3.**
ఆకాశం ఎత్తు హర్మ్యాలు
కడ్తాడు మనిషి
తన షట్చక్రములే
దాటలేడు..

**4.**
డ్రైవర్కి దేవుడికి
దగ్గరుండాలి
వెనక సీట్లో
డక్కాముక్కీలెక్కువ..

**5.**
డ్రైవర్ కాదు
కారు ఓనర్ అనుకున్నా
యూనిఫాం చెప్పింది
వీడు డ్రైవరని..



వినోదం

# మన సినిమాలు

మహేశ్వరం నాగభూషణం



98929 96367

భారతీయ సినిమాలకు దాదాపు 100 సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ వంద సంవత్సరాలలో మన సినిమాల ధోరణిలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. సినిమాల వల్ల వినోదంతో పాటు విజ్ఞానం కూడా కలిగే అవకాశం ఉంది. మారుతున్న కాలంతో పాటు సినిమాలు కూడా ఎన్నో విధాలుగా మార్పు చెందాయి.

పాత సినిమాలు గనక చూసినట్లయితే అప్పటి సామాజిక పరిస్థితులు, విలువలు లాంటి ఆధారంగా ఉండేవి. పైగా ఎక్కువ శాతం పౌరాణిక, ఆధ్యాత్మిక, సమకాలీన సమస్యలపై ఉండేవి. దాంతో ఆ సినిమాలు ఇప్పటికీ కొనియాడబడుతున్నవి. కొన్ని పాత సినిమాలు.. అంటే.. **పాతాళ భైరవి, మిస్సమ్మ, మాయాబజార్, దేవదాసు, లవకుశ, గుండమ్మ కథ, భక్త తుకారాం** లాంటి సినిమాలు అప్పటి తరాన్నే కాదు.. ఇప్పటికీ ఇప్పటి తరాన్ని కూడా ఆకట్టుకుంటున్నాయి. హాస్యం తో పాటు నవరసాలను కలగలిపి తీసిన ఆ సినిమాలు కళాఖండాలుగా నిలిచిపోయాయి.

జనరంజక సినిమాలు తీసిన నిర్మాత దర్శకులెందరో ఉన్నారు. వారిలో **కె.విశ్వనాథ్, కె.వి.రెడ్డి, డి.యోగానంద్, బాపు, దాసరి నారాయణరావు** లాంటి **పాత కొత్త దర్శకులు** సినీ ప్రేక్షకుల్ని ఎంతో అలరించారు. ఎన్నో అంశాలపై అంటే ప్రేమ, కరుణ, భక్తి, హాస్యం, కుటుంబ విలువలు లాంటి వాటిపై రూపొందించిన సినిమాలు అప్పటి జనాలపై చెరగని ముద్రను వేశాయి.

ఇక కథానాయకుల విషయానికి వస్తే, ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. **ఎన్.టి.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు** లాంటి వారు అవిస్మరణీయులు.. వారిప్పుడు ఈ లోకంలో లేకపోయినప్పటికీ కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. సినీరంగంలో వీరు అమరులు. వీరితో పాటు.. **కాంతారావు, కృష్ణ, కృష్ణంరాజు, శోభన్ బాబు, హరినాథ్, రామకృష్ణ, చలం** లాంటి వారెందరో సినీ కళామతల్లికి తమదైన సేవలెన్నో అందించారు.

హాస్యంలో **రేలంగి, రమణారెడ్డి, రాజబాబు, పద్మనాభం లాంటి** వారెందరో ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించి, చిరంజీవులై నిలిచిపోయారు. నటీమణుల్లో **సావిత్రి, జమున,**



అప్పుడు



అప్పుడు

**అంజలీదేవి, భానుమతి** లాంటివారు అపూర్వమైన నటనాభినయంతో శాశ్వతంగా మరిచిపోలేని మహానటీమణులుగా పేరు పొందారు.

ఆనాటి సినిమాల్లో నవ రసాలుండేవి.. హాస్యం ప్రేక్షకుల్ని నవ్వించేది. విషాదం కన్నీళ్ళు పెట్టించేది. ఆవేశం ఉర్రూతలూగించేది. వీరత్వం ఉత్తేజపరిచేది. ఆ సినిమాల్లోని సంగీతం రాళ్ళను కూడా కరిగించే స్థాయిలో ఉండేది. మధురమైన గీతాలు నేటికీ అజరామరంగా ఉండిపోయాయి.

ఆ రకంగా ఆనాటి సినిమాలు జనం గుండెల్లో నిలిచిపోయాయి. మరి నేటి సినిమాల సంగతి ఎలా వుందంటే.. **అశ్లీలత** ఒక్కటే సినిమాకు ఆధారంగా ఉంటోంది. ఆ తర్వాత స్థానం **హింస ది..** విపరీతమైన హింస ప్రేక్షకులకు వికారం

కలిగించేలా ఉంటోంది. సంగీతం పేరుతో అందించే శబ్ద కాలుష్యం నేటి తరం మెదళ్ళపై విపరీతమైన ప్రభావాన్ని ముద్ర వేస్తోంది. సినిమాల ప్రభావం ప్రేక్షకుల పై ఎంతగా ఉంటుందన్నది చర్చనీయాంశమే కావొచ్చు కానీ, లేత మెదళ్ళ మీద మాత్రం ఎంతో నెగెటివ్ మార్పులకు కారణమవుతోంది. హింస, అశ్లీలత, విలువల శూన్యత, హోరు, నగ్నత్వం లాంటి వెన్నో నేటి తరం ఆలోచనల్లో విషబీజాల్ని నాటుతున్నాయి అనడంలో సందేహమేమీ లేదు. అయితే మార్పు అనేది అనివార్యం. పాత తరం సినిమాలు ఇప్పటి తరానికి అంతగా రుచించవు. వర్తమాన పరిస్థితుల్లో సమస్యలు వేరుగా ఉంటున్నాయి. కొత్తతరహా వినోదాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. నేటి తరానికి తగిన సినిమాలు తీయడంలో తప్పేమీ లేదు. కానీ, కొత్తదనం పేరుతో నానారకాల చెత్తను ప్రజలపైకి పంపడంలో అర్థం లేదు. అదంతా మంచిది కూడా కాదు.

ప్రేమ దృశ్యాల్ని చూపించడం తప్పు కాదు. కానీ పడగ్గది దృశ్యాల్ని పచ్చిగా చూపించడం తప్పు. పోరాటాల్ని చూపించడంలో తప్పు లేదు కానీ, పోరాటాల పేరుతో రక్తపుటేరులు పారించడం, క్రూరమైన దృశ్యాల్ని చిత్రీకరించడం తప్పు. హాస్యం పేరుతో బూతులు మాట్లాడించడం తప్పు..

ప్రస్తుతం నేటి పిల్లలు సెల్ ఫోన్లలో మునిగి ఉంటున్నారు. సెల్ ఫోన్ల ప్రభావం కూడా పిల్లల్లో ఎక్కువగా ఉంటోంది. అందులో చదువుకునేది తక్కువ.. వెధవ వేసాలు వేయడం ఎక్కువగా ఉంటోంది. మరోవైపు ఇలాంటి హింసప్రధానమైన, సెక్స్ ప్రదానమైన సినిమాలను వండి వడ్డిస్తుంటే ఈ తరం గతి ఏం కావాలి..? ఆలోచించాల్సిన సమయం వచ్చేసింది.

నేటి సినిమాల్లో దేశభక్తి, విలువలు, తల్లిదండ్రులను ప్రేమించే తత్వం, పరోపకారం, మానవ సేవ, మానవ సంబంధాలలాంటివి ఏవీ ఉండడం లేదు.. హింస, రోత, బూతు, రక్తం, సెక్స్, పరికరాల హోరు, నానా భీభత్సం ప్రేక్షకుల్ని ఇప్పటికే దిశాహీనంగా మార్చేశాయి. ఇలాంటి వాటిని వీలైనంతగా కట్టడి చేయలేకపోతే రేపటి తరం మానవత్వానికి దూరంగా వెళ్ళిపోవడం ఖాయం.

సినీ ప్రపంచంలోని వారంతా, మంచి విలువలతో కూడిన సినిమాలు, మంచి పాటలు, మంచి సంగీతం, మంచి హాస్యం ఉండే సినిమాలని రూపొందించే ప్రయత్నం చేయాలి. దాంతో సమాజానికి అంతో ఇంతో మేలు జరిగే అవకాశం ఉంటుంది. జనాలు కూడా మంచి సినిమాలను ఆదరించినప్పుడే మరిన్ని మంచి సినిమాలు వచ్చే అవకాశం ఉంటుంది.

❀❀❀

కవితా దర్పణం

# యెల్ది సూక్తులు

- యెల్ది సుదర్శన్



98924 11067

1

మన ప్రగతి ప్రదర్శనలో
మనమే హీరో..
ఐనా.. మనను హీరోను చేసిన
దర్శకుడు మన నాన్నేనని
మరిచిపోకు..!
జీవితంలో ఏది కోల్పోయినా
పొందవచ్చు కానీ..
జీవితం ఇచ్చిన తల్లిదండ్రులను
కోల్పోకు ..మరుజన్మ ఉంటుంది మరి..!!

2

మహాత్ముల ప్రవచనాలు వినే
అవకాశం లేనప్పుడు..
బతకడమెలానో చెప్పే
అనుభవాలను నెమరువేసుకో.!
ఓదార్పు పేరుతో
దగ్గరై మన రహస్యాలు లాగే
వారితో భద్రంగా మెదులుకో..!!

❀❀❀


## దర్పణంలో ప్రకటన రేట్లు

**కవర్ పేజీలు- రంగుల్లో**

**బ్యాక్ పేజీ : రూ॥లు 5000/-**
**రెండవ, మూడవ పేజీలు : రూ॥లు 4000/-**

**లోపలి పేజీల్లో..**

**ఫుల్ పేజీ (బ్లాక్ అండ్ వైట్) : రూ॥లు 2500/-**
**హాఫ్ పేజీ (బ్లాక్ అండ్ వైట్) : రూ॥లు 1500/-**

**సూచన**

- జీవిత సభ్యులకు 10% డిస్కాంట్
- ఒకేసారి అరునెలలు అంతకంటే ఎక్కువ నెలలు ఇచ్చినట్లయితే అధనంగా మరో 10% డిస్కాంట్ ఇవ్వబడును.

**మొత్తం పేమెంట్ ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది**

నీతి కథ

# కొత్త కోణం

సేకరణ:
జిల్లా గోవర్ధన్
98190 96949


రామాయణంలో..


మహా భారతంలో..

తన చివరి శ్వాసను విడుస్తున్న జటాయువు తాను రావణుడితో గెలవలేనని తెలిసి కూడా పోరాడింది. తాను పోరాడకపోతే రాబోయే తరాల వారు తనను పిరికివాడు అని అనుకుంటారని భావించింది.

రావణుడు జటాయువు రెండు రెక్కల్ని తెంచినపుడు.. అపుడు మృత్యువు వచ్చింది. జటాయువు మృత్యువుకు సవాల్ విసిరాడు.

'జాగ్రత్త..! ఓ మృత్యువా..! ముందుకు రావడానికి సాహసం చేయొద్దు.. నేను ఎప్పటి వరకు మరణాన్ని అంగీకరించనో, అప్పటి వరకు నువ్వు నన్ను తాకవద్దు. నేను సీతామాత యొక్క సమాచారం 'ప్రభు శ్రీరాముడికి' చెప్పనంత వరకు నా వద్దకు రావద్దు..' అన్నాడు. మరణం జటాయువును తాకలేకపోతోంది. మరణం కదలకుండా నిల్చునే ఉంది. వణుకుతూనే ఉంది. కోరుకోగానే చనిపోయే వరం జటాయువుకు వచ్చింది.

కానీ, మహాభారతానికి చెందిన భీష్మ పితామహుడు 58 రోజులు అంపశయ్య మీద పడుకుని మరణం కోసం ఎదురుచూశాడు. అతని కళ్ళలో కన్నీళ్ళు.. ఏడుస్తూనే ఉన్నాడు. కానీ, భగవంతుడు మనస్సులో తనకి తాను చిరునవ్వు నవ్వుతున్నాడు..!

ఈ దృశ్యం అలౌకికమైనది.

రామాయణంలో జటాయువు శ్రీరాముడి ఒడిలో పడుకుని ఉన్నాడు. ప్రభు శ్రీరామ్ ఏడుస్తున్నాడు. జటాయువు చిరునవ్వు నవ్వుతున్నాడు.

అక్కడ మహాభారతంలో..

భీష్మ పితామహుడు ఏడుస్తున్నాడు మరియు శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వుతున్నాడు.. తేడా ఉందా..? లేదా..?

అదే సమయంలో, జటాయువుకు ప్రభువు శ్రీరాముడి ఒడి పాన్పుగా అయింది.. కానీ, భీష్మ పితామహుడు చనిపోయేటప్పుడు బాణం పాన్పుగా అయింది..!

జటాయువు తన కర్మ బలం ద్వారా ప్రభు శ్రీరాముడి యొక్క ఒడిలో ప్రాణ త్యాగం చేస్తాడు. జటాయువు ప్రభు శ్రీరాముడి శరణులోకి చేరాడు. మరియు బాణాల పై భీష్మ పితామహుడు ఏడుస్తున్నాడు.

ఇంత తేడా ఎందుకు..? ఇంతటి తేడా ఎందుకంటే...

ద్రౌపది ప్రతిష్టను నిండు సభలో తీస్తున్నా భీష్మ పితామహుడు చూస్తూ ఊరుకున్నాడు. అడ్డుకోలేకపోయాడు. దుశ్శాసనునికి ధైర్యం ఇచ్చాడు. దుర్యోధనుడికి అవకాశం ఇచ్చాడు. కానీ, ద్రౌపది ఏడుస్తూనే ఉంది.. ఏడుస్తూ, అరుస్తూ, అరుస్తూ వున్నా సరే భీష్మ పితామహుడు తల వంచుకునే వున్నాడు. ద్రౌపదిని రక్షించలేదు.

దీని ఫలితం ఏమిటంటే.. మరణం కోరుకున్నప్పుడే వరం వచ్చిన తరువాత కూడా భీష్మ పితామహుడికి అంపశయ్య దక్కింది.

జటాయువు మహిళని గౌరవించాడు.. తన ప్రాణాన్ని త్యాగం చేశాడు.. కాబట్టి చనిపోతున్నప్పుడు, అతనికి శ్రీరాముడి ఒడి అనే పాన్పు లభించింది.

ఇతరులకు తప్పు జరిగిందని చూసి కూడా ఎవరు కళ్ళు తిప్పుకుంటారో, వారి గతి భీష్ముడిలా అవుతుంది. ఎవరైతే ఫలితం తెలిసినప్పటికీ ఇతరుల కోసం పోరాడుతారో వారు మహాత్మ జటాయువులా కీర్తి సంపాదిస్తారు.

త్యాగం ఏనాటికీ మాసిపోదు.. అది చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.